ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 208 | శనివారం 14-03-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-

## పదవ తరగతి విద్యార్థులు
# ధైర్యంగా పరీక్షలు రాయండి.

## విద్యార్థులందరికీ అందరికీ ఆల్ ద బెస్ట్

- డిఇఓ లకు కృతజ్ఞతలు
- డాక్టర్ పొదిల వెంకట్





హైదరాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్/ మార్చ్ 13

నేటి నుండి పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు అందరూ ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల తల్లిదండ్రుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొదిల వెంకట్ ఆకాంక్షించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు కనీసం 40 నిమిషాలు ముందుగానే చేరుకోవాలని అవసరమైన రైటింగ్ ప్యాడ్ పెన్ను మరియు ఇతర పరీక్షలకు అవసరమైన సామాగ్రిని వెంట తీసుకురావాలని ఆయన సూచించారు. ఇంటి నుండి బయలుదేరే ముందు హాల్ టికెట్ మరియు ఇతర అవసరమైన వస్తువులు ఉన్నాయా లేదా తప్పకుండా పరిశీలించుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ విషయంలో (డీఈవో )జిల్లా విద్యాధికారులు తగు శ్రద్ధ పెట్టి విద్యార్థులు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు రాయడానికి వీరు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని ఆయన అన్నారు.

-మిగతా 2 లో



## కృషి క్రమశిక్షణ పట్టుదల
# విజయానికి పునాది

### మహబూబాబాద్ డీఈవో

మహబూబాబాద్/ సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చ్ 13

సంవత్సరం పాటు కష్టపడి చదివిన చదువును కృషి క్రమశిక్షణ పట్టుదలతో రాసినట్లయితే మీ విజయాన్ని ఎవరు ఆపలేరని మహబూబాబాద్ జిల్లా డీఈవో అన్నారు. నేటి నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా ఆయన విద్యార్థులకు ఒక సూచన చేస్తూ పరీక్ష అనేది భయపడాల్సింది కాదు మీ ప్రతిభ నేర్పించుకునే అవకాశం మాత్రమే అని ఆయన అన్నారు. ఆత్మవిశ్వాసంతో ప్రశాంతంగా సమయానికి చూసుకుంటూ ప్రశ్నలకు సమాధానం రాయాలని మీపై నమ్మకం పెట్టుకొని రాస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని ఆయన అన్నారు. మీ భవిష్యత్తు కోసం ఈ పరీక్ష ఒక ముఖ్యమైన పెట్టుబడి అని దాని ధైర్యంగా అధిరోహిస్తే మీ విజయం సాధ్యన్నారు. మీ గురువులు తల్లిదండ్రులు అందరూ మీతో పాటు ఉంటారని దాన్ని మనసులో నింపుకొని ప్రశాంతంగా పరీక్షలు రాసి ప్రథమ శ్రేణిలో ఉత్తర్వులు కావాలని ఆశిస్తున్నానని అయన ఆకాంక్షించారు.

## ఒత్తిడికి గురికాకుండా
# పరీక్షలు రాయండి.

### పదవ తరగతి విద్యార్థులకు హైదరాబాద్ డిఇ ఓ రోహిణి సూచన

హైదరాబాద్/ సామాజిక తెలంగాణ న్యూస్/ మార్చ్ 13

పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని హైదరాబాద్ జిల్లా విద్యాధికారి రోహిణి సూచించారు. నేటి నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నందున ఆమె విద్యార్థులకు కొన్ని సూచనలు తెలిపారు. హాల్ టికెట్లు పరీక్ష కేంద్రానికి తీసుకురావాలని అది లేకపోతే పరీక్షలకు అనుమతించరని అన్నారు. పరీక్ష కేంద్రానికి 30 నిమిషాలు ముందుగా చేరుకోవాలన్నారు. అవసరమైన స్టేషనరీ నీలం నలుపు పెన్నులు పెన్సిళ్లు రబ్బరు స్కేలు తీసుకురావాలన్నారు. ఇన్విజిలేటర్ ఇచ్చే సూచనలు జాగ్రత్తగా విని పరీక్ష హాల్లో అన్ని విషయాలను సూచనలను పాటించాలని అన్నారు.ప్రశ్నాపత్రం పూర్తిగా చదివి ప్రారంభించే ముందు అన్ని ప్రశ్నలు

-మిగతా 2 లో



## పదవ తరగతి పరీక్షకు
# పగడ్బంది ఏర్పాట్లు.

### డిఇఓ భోజన్న వెల్లడి.



నిర్మల్ / సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చి 13

నేటి నుండి జరుగుతున్న పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాధికారి భోజన్న తెలిపారు. గతంలో ఎన్నడులేని విధంగా ఈసారి దీర్ఘకాలం పాటు పరీక్షలు నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు విద్యాశాఖ ప్రత్యేక ప్రాణాలికలకు సిద్ధం చేసిందని ఆయన అన్నారు. జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలు బాలురు 47006 మంది బాలికలు 4964 మంది పరీక్ష రాసినట్టు ఆయన తెలిపారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యాశాఖ ఆయన పాఠశాల యాజమాన్యం జాగ్రత్త తీసుకున్నయని ఆయన అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టెట్టమైన బాధతో పాటు బిఎన్ఎస్ఎఫ్ సెక్షన్ 163 అమలు చేయబడుతుందని పరీక్ష కేంద్రాల నుండి ముగింపు వరకు ఈ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో సెట్టింగ్ స్పెడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని నిషేధిత మెటీరియల్ ఎవరు కూడా తీసుకురావద్దని ఆయన విద్యార్థులకు సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు
# తెలిపిన గద్వాల డిఇవో విజయలక్ష్మి

గద్వాల /సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చి 13

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులందరు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఆందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని జోగులాంబ గద్వాల జిల్లా విద్యాధికారి కే విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సంవత్సరం పొడవున చదివిన విషయాలను ప్రశాంతంగా గుర్తు చేసుకొని సమయాన్ని సక్రమంగా వినియోగిస్తూ సమాధానాలు రాయాలని ఆమన్నారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు ధైర్యం చెప్పి వారికి




అనుకూలమైన వాతావరణ కల్పించాలన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో పట్టుదలతో పరీక్ష రాసి మంచి మార్కులు సాధించాలని డిఇఓ ఆకాంక్షించారు.

## విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో
# పరీక్షలు రాయండి.

నిజామాబాద్ /సామాజిక తెలంగాణ న్యూస్/ మార్చ్ 13

నేటి నుంచి జరుగుతున్న పదవ తరగతి విద్యార్థులు అందరూ క్రమశిక్షణతో ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని నిజామాబాద్ జిల్లా విద్యాధికారి విద్యార్థులకు సూచించారు. విద్యార్థులందరూ ప్రతి ప్రశ్నని అర్థం చేసుకొని ఆన్సర్ రాయాలని తర్వాత ప్రతిది కూడా వెరిఫై చేసుకోవాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను ప్రోత్సహించే విధంగా వాతావరణం కల్పించాలని ఆయన అన్నారు.



## విద్యార్థులందరూ ఆత్మవిశ్వాసంతో
# పరీక్షలు రాయండి.


### రంగారెడ్డి జిల్లా డీఈఓ సుసింధర్ రావు

రంగారెడ్డి /సామాజిక తెలంగాణ న్యూస్ /మార్చ్ 13

నేటి నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు అందరూ ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో ఆత్మస్థైర్యాలతో పరీక్షలు రాసినట్లయితే ప్రతి ఒక్కరు కూడా ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు అవుతారని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సిసిందర్రావు అన్నారు. విద్యార్థులందరూ ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా తాము సంవత్సర మొత్తం చదువుకున్న పాఠాన్ని ప్రశ్న రూపంలో వస్తుందందున అర్థం చేసుకొని ప్రతి జవాబు కూడా ప్రశ్నకు తగ్గట్టు రాసినట్లయితే మంచి మార్కులతో ప్రతి ఒక్కరూ విజయం సాధిస్తారని ఆయన అన్నారు. విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష మొదటిసారిగా రాస్తున్నందున ఏమాత్రం ఒత్తిడికి లోన్ కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన అన్నారు. విద్యాశాఖ చూపిన సూచనలు పరిగణలోకి తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలుపుతూ సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకొని ప్రశాంతంగా మనసుపెట్టి పరీక్షలు రాయాలని సిసిందర్రావు అన్నారు.



# కొత్త పార్టీ పేరును ప్రకటించిన శశికళ




**చెన్నై: సామాజికతెలంగాణ న్యూస్/ మార్చ్ 13**

తమిళనాడు దివంగత మాజీ సీఎం జయలలిత సన్నిహితురాలు, అన్నాడీఎంకే మాజీ జనరల్ సెక్రటరీ వీకే శశికళ(ఝుంఱఅఝ్రీఖ).. కొత్త పార్టీని స్థాపించారు. ఆ పార్టీకి ఆల్ ఇండియా పురచ్చి తలైవార్ మక్కల్ మున్నేత్ర కజగం అని నామకరం చేశారు. ఏఐపీటీఎంఎంకే పేరును ఇవాళ ఆమె వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 24వ తేదీన రామనాథపురం జిల్లాలోని కాముతి లో జరిగిన సమావేశంలో పార్టీ జెండాను శశికళ ఆవిష్కరించిన విషయం తెలిసిందే. కొబ్బరిచెట్ల ఫార్మ్‌ను పార్టీ బొమ్మగా ప్రకటించారు.ప్రస్తుతం శశికళ వయసు 71 ఏళ్లు. త్వరలో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తమ పార్టీ సింబల్ ఐక్యతకు సంకేతం అని ఆమె అన్నారు. తమ పార్టీ ఓ ఉమ్మడి కుటుంబం తరహాలో పనిచేస్తుందన్నారు. తమిళనాడు, పుదుచ్చరిలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీచేయనున్నట్లు ఆమె చెప్పారు. మన నాయకుడు ఎంజీ రామచంద్రన్ ఎదుర్కొన్న దశలోనే తాను కూడా ఉన్నానని, క్యాడర్ ప్రారంభించిన పార్టీలోనే ఆయన చేరారని ఆమె అన్నారు. తమ పార్టీ జెండాలో నలుపు, తెలుపు, ఎరుపు రంగులు ఉన్నాయన్నారు. ఆ జెండాలో మాజీ సీఎంలు సీఎన్ అన్నాదురై, ఎంజీ రామచంద్రన్, జయలలిత ఫోటోలు కూడా ఉన్నాయి.

# ఇరాన్ పాఠశాల మృతుల కుటుంబాలకు చైనా సాయం




**బీజింగ్ :సామాజికతెలంగాణ న్యూస్/ మార్చ్ 13**

ఇరాన్‌లోని ఒక పాఠశాలపై 'విచక్షణారహిత' క్షిపణి దాడిలో మరణించిన విద్యార్థుల తల్లిదండ్రులకు సాయం అందించనున్నట్లు చైనా శుక్రవారం ప్రకటించింది. ఇటీవల ఇరాన్ ప్రాథమిక పాఠశాలపై జరిగిన దాడిలో విద్యార్థులు మరణించడంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి జియాకున్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇరానియన్ రెడె క్రెసెంట్ సొసైటీకి చైనా రెడ్ క్రాస్ సొసైటీ అత్యవసర మానవతా సాయంగా 200,000 డాలర్లు (రూ.1.84కోట్లు) అందించాలని నిర్ణయించిందని అన్నారు. ఈ దాడిని అంతర్జాతీయ మానవీయ చట్టాన్ని 'తీవ్రమైన ఉల్లంఘన'గా అభివర్ణించారు. పాఠశాలలు, పిల్లలపై దాడులు "అంతర్జాతీయ మానవతా చట్టాన్ని మరింత తీవ్రంగా ఉల్లంఘించడం, మనస్సాక్షి మరియు నైతికత ప్రాథమిక లక్ష్యాన్ని ఉల్లంఘించడం" అని పేర్కొన్నారు.

### ఒత్తిడికి గురికాకుండా

# పరీక్షలు రాయండి.

మొదటి తరువాయి



అర్థం చేసుకొని శుభ్రంగా స్పష్టంగా ఆన్సర్ రాయాలని ఆమె సూచించారు. ఒక ప్రశ్న తెలియకపోతే తర్వాత దానికి వెళ్లి తర్వాత తిరిగి మళ్ళీ అదే ప్రశ్న గురించి ప్రయత్నం చేయొచ్చు అన్నారు. పరీక్షలకు ముందు రాత్రి బాగా నిద్రపోయి ముఖ్యమైన పాయింట్లను పునర్విమర్శ చేసుకోవాలన్నారు. పరీక్షలకు హాజరే విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లో కూడా మొబైల్ ఫోన్లో ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురావద్దని ఇవి పరీక్ష కేంద్రాల్లో నిషేధించబడ్డాయన్నారు. నకలు చేయాలని ప్రయత్నం చేయొద్దు అట్లా చేసినట్లు అయితే మాల్ ప్రాక్టీస్ కింద చీటింగ్ చేస్తే పరీక్ష రద్దు కావచ్చు అని కూడా అన్నారు. ప్రశ్నాపత్రం లేదా డెస్క్ పై అవసరం లేకుండా ఏదైనా రాయవద్దని చెప్పారు. పరీక్ష సమయంలో ఇతర విద్యార్థులతో మాట్లాడిన అది మాల్ ప్రాక్టీస్గా పరిమించబడుతుందన్నారు. పరీక్ష హాల్లో నుండి ముందుగా వదిలి వెళ్ళవద్దు మీ ప్రశ్న పత్రాన్ని మరల చెక్ చేసుకోవాలని ఆమె అన్నారు.అన్ని సమాధానాలు రాయబడ్డాయా లేదా పూర్తి నిర్ధారణ చేసుకున్న తర్వాతనే పేపర్ను ఎలిజిలేటర్ కి ఇచ్చి వెళ్లాలని డీఈవో రోహిణి విద్యార్థులకు సూచించారు.

# పదవ తరగతి విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయండి.

మొదటి తరువాయి

ప్రధానంగా హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ జిల్లా డీఈవోలు సమయస్ఫూర్తితో విద్యార్థులకు మంచి సూచనలు ఇవ్వటాన్ని ఆయన కొనియాడారు. పరీక్షలు జరుగుతున్న విషయంలో తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని ఆయన సూచించారు. పరీక్ష హాల్లోకి వెళ్లిన తరువాత ప్రశాంతంగా ఒకసారి ప్రశ్నాపత్రాన్ని పూర్తిగా చదివి అనంతరం సమాధానం రాయడం ప్రారంభించాలని ఆయన విద్యార్థులకు సలహా ఇచ్చారు. మొదటగా గుర్తుకు వచ్చినవి రాసి తర్వాత టైంలో ఆలోచించుకొని మిగతావి కూడా రాయాలని ఆయన సూచించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను కూడా చూస్తున్న ఇతరునంలో రాష్ట్ర ప్రభుత్వం పరిషత్ కేంద్రాల వద్ద ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తుందని ముఖ్యంగా పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్ శబ్దాన్ని నియంత్రించడం విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడటం విద్యార్థులకు తగిన త్రాగునీటి సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలని ఆయన విద్యాధికారులకు డీఈఓ లకు ఆయన విజ్ఞప్తి చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ను మళ్ళించాలని ట్రాఫిక్ పోలీసులకు ఆయన సూచించారు.మరోసారి ఎస్ఎస్సి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ ఈ సందర్భంగా



ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు లిఫ్టు అడిగినప్పుడు ప్రతి ఒక్కరూ కూడా వారికి లిఫ్ట్ ఇచ్చి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా సహకరించాలని పొదిల వెంకట్ విజ్ఞప్తి చేశారు.

**బడ్జెట్లో 30 శాతం నిధులు విద్యా రంగానికి కేటాయించాలి. పొదిల వెంకట్ డిమాండ్.**

15వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థుల తల్లిదండ్రుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొదిల వెంకట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. విద్యా రంగంలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం సీరియస్గా తీసుకొని తక్షణమే వాటిని పరిష్కరించే దశగా ఆలోచన చేయాలన్నారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని అవి నిజం కావని ప్రభుత్వ ఉపాధ్యాయులకు కూడా సరియైన ట్రైనింగ్ ఇచ్చి వారు విద్యార్థులకు మంచి బోధన అందించడానికి వాళ్ళని ప్రోత్సహించాల్సిన అవసరం రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని వెంకట్ అభిప్రాయపడ్డారు.

# బహుజన రాజ్యాధికార యుద్ధభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి





**ఓయూ బహుజన విద్యార్థి సంఘాలు**

**ఉస్మానియా యూనివర్సిటీ/హైదరాబాద్/సామాజిక తెలంగాణ న్యూస్/మార్చ్ 13**

మాన్యశ్రీ కాన్షిరామ్ 92వ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రమ్ శేఖర్ అన్న ఆధ్వర్యంలో మార్చి 15, 2026న సాయంత్రం 5 గంటలకు రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ మున్సిపల్ మైదానంలో నిర్వహించబడనున్న "బహుజన రాజ్యాధికార యుద్ధభేరి" భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం బహుజన విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.ఈ సందర్భంగా ఓయూ బహుజన విద్యార్థి సంఘాల ప్రతినిధులు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అన్నను కలిసి సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం "తెలంగాణలో బహుజన రాజ్యం -- విద్యార్థుల అంతిమ కర్తవ్యం, భవిష్యత్తు బహుజన రాజకీయాలు" తదితర అంశాలపై ఆయనతో బహుజన విద్యార్థి సంఘాల నాయకులు సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఓయూ బహుజన విద్యార్థి సంఘాల జేఏసీ అధ్యక్షుడు మరియు డీబీఎస్ఏ రాష్ట్ర సమన్వయకర్త జంగిలి దర్శన్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారమే తమ అంతిమ లక్ష్యమని, ఆ లక్ష్య సాధన దిశగా పనిచేస్తున్న ఓయూ బహుజన విద్యార్థి సంఘాలు బడంగ్‌పేట్‌లో నిర్వహించబడనున్న బహుజన రాజ్యాధికార యుద్ధభేరి సభకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మేధావులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, ఉద్యమకారులు, వాగ్గేయకారులు మరియు సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణలో బహుజన రాజ్యాధికారాన్ని సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని జంగిలి దర్శన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ పీహెచ్‌డీ పరిశోధన విద్యార్థి, డీబీఎస్ఏ రాష్ట్ర సమన్వయకర్త జంగిలి దర్శన్, బీఎస్ఎఫ్ఐ జాతీయ సమన్వయకర్త కరుణాకర్ బహుజన్, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, డీబీఎస్ఏ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఇంచార్జి ప్రశాంత్ చిన్నా, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, డీఎంఎస్ఏ రాష్ట్ర నాయకుడు రాజు, డీబీఎస్ఏ ఓయూ పరిశోధన విద్యార్థి అరవింద్, డీబీఎస్ఏ హైదరాబాద్ కార్యదర్శి మహేష్, బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు ప్రశాంత్, పూలే అంబేద్కర్ విద్యార్థి సంఘం నాయకుడు ప్రవీణ్, ఓయూ మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర నాయకుడు లోకేష్, డీబీఎస్ఏ నాయకులు విష్ణు, కిరణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి టెన్త్ పరీక్షలు. 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతించరు.

## జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు.

**హైదరాబాద్/ సామాజికతెలంగాణ న్యూస్/ మార్చ్ 13**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం. ఈ విద్యా సంవత్సరం మొత్తం 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, వారి కోసం విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది.పరీక్ష ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, కేవలం ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో ఉదయం 9.35 గంటల వరకు మాత్రమే విద్యార్థులను హాలులోకి అనుమతిస్తామని అధికారులు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆఖరి నిమిషం రద్దీని, ఒత్తిడిని నివారించడానికి విద్యార్థులు కనీసం అరగంట ముందే, అంటే ఉదయం 9.00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.పరీక్షల నిర్వహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన విద్యాశాఖ, మాల్ ప్రాక్టీస్



జరగకుండా ఉండేందుకు సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దించింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని, హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో ప్రధానోపాధ్యాయుడితో అటెస్టేషన్ చేయించుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని కేంద్రాలలో తాగునీరు, ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలను సిద్ధం చేశారు. నిమిషం ఆలస్యం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జైపూర్ ఏసీపి వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144)అమలు**

**పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ షాపులు మూసివేత**



నల్లగొండ బ్యూరో, మార్చి 13 (సామాజిక తెలంగాణ )
లజిల్లాలో ఈ నెల 14 వ తేదీ నుండి వచ్చే నెల 16 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. జిల్లాలో నిర్వహించబడుతున్న పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులు గుంపులుగా చేరకుండా ఉండేందుకు జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ నిబంధనల ప్రకారం పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో ప్రజలు గుమిగూడరాదని, ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పరీక్షల సమయంలో ఎలాంటి అక్రమ చర్యలు జరగకుండా ఉండేందుకు పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు మరియు ఫోటోకాపీ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా ప్రశ్నాపత్రాల లీకేజీ, కాపీయింగ్ వంటి అక్రమాలకు అవకాశం లేకుండా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అలాగే పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో లౌడ్ స్పీకర్లు వినియోగించకుండా మూసివేయాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తమ హాల్ టికెట్‌లో పేర్కొన్న సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఎస్పీ సూచించారు. పరీక్షా హాల్‌లోకి ప్రవేశించే సమయంలో ప్రధాన గేట్ వద్ద పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారని, అభ్యర్థులు వారికి సహకరించాలని కోరారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్‌లు, పెన్ డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, వాలెట్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లేందుకు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, అవసరమైన చోట మొబైల్ పట్రోలింగ్ నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద తిరుగుతూ కనిపించినట్లయితే వెంటనే విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కూడా చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. పరీక్షా సమయాల్లో పరీక్షా కేంద్రాల సమీపంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులను నియమించనున్నట్లు తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకునేలా తల్లిదండ్రులు ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అలాగే పరీక్షల నిర్వహణకుసంబంధించిఎలాంటిఅనుమానాస్పద చర్యలు గమనించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించి, సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**ప్రజా ప్రతినిధులు, అధికారులందరు కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుంది**


**మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

**ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం**

**ఎమ్మెల్సీ శంకర్ నాయక్**









నల్లగొండ బ్యూరో, మార్చి 13 (సామాజిక తెలంగాణ )
నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా శుక్రవారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ లో నిర్వహించిన మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజులపాటు నిర్వహించవలసిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం రూపొందించి పది ప్రధాన అంశాలను తీసుకొని వాటి పై అవగాహనతో పాటు,సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా, ఇప్పటివరకు ప్రభుత్వం సాధించిన అభివృద్ధి పై ప్రజలకు తెలియజేసేందుకు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. ఇందులో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు అన్ని గ్రామాలు, పట్టణాలు, కార్యాలయాలలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టేందుకు నిర్దేశించడం జరిగిందని, అంతేకాక అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కారం చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు గ్రామాలలో పర్యటిస్తే సమస్యలు తెలుస్తాయని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీడీవోలు గ్రామ వారీగా ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను రూపొందించి ఏప్రిల్ 2 న నిర్వహించనున్న గ్రామసభలలో వాటిని చదివి వినిపించాలని, అదేవిధంగా ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను గ్రామసభలలో,మున్సిపల్ పట్టణాలలో చర్చించాలన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందని, ఎల్ -3 నుండి ఎల్- 1 కు వచ్చిన కొన్ని ఇండ్ల సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని , ఉగాది నాటికి సామూహిక ఇందిరమ్మ గృహప్రవేశాలను చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 14 నుండి జరిగే ఎస్ ఎస్ సి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని ,జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరూ 10 వ తరగతి పరీక్షలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారుపశ్చిమాషియా యుద్ధ నేపథ్యంలో నెలకొన్న ఎల్పీజీ గ్యాస్ కొరతపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని, వాణిజ్యపరమైన సిలిండర్లకు మాత్రమే కొరత ఉందని అందువల్ల ప్రజలు అపోహలను నమ్మవద్దని, దళారీల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ఎల్పిజి గ్యాస్ సరఫరా విషయమై గురువారమే ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, జిల్లాలో డొమెస్టిక్ ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లను అక్రమంగా కమర్షియల్ కు వాడిన 16 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఉద్దేశాలు, మార్గదర్శకత్వాన్ని నెరవేర్చే విధంగా 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ప్రతి ఒక్కరూ పనిచేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు,అధికారులందరు కలిసికట్టుగా పనిచేసి మిర్యాలగూడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు నిలపాలన్నారు. మిర్యాలగూడ వాణిజ్యపరంగా ముందున్నప్పటికీ అనేక మంది పేదవారు ఉన్నారని, వారికి విద్య ,వైద్యానికి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. యూరియాకు సంబంధించి మండలాల వారీగా కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వారిగా తమకు కేటాయించాలని, వైటిపిఎస్ కు సంబంధించిన సిఎస్ఆర్ నిధులను అభివృద్ధి పనులకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతన ప్రజాప్రతినిధులు గ్రామాలు, మండలాలలో పర్యటించి సమస్యలు గుర్తించి పరిష్కరించాలని, అంతేకాక సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే నిధుల అంచనాలను రూపొంది సమర్పించాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజాభివృద్ధే అందరి లక్ష్యం కావాలని, నియోజకవర్గంలో తాగునీరు, విద్యుత్తు సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అందరికీ విద్య, వైద్యం అందుబాటులో ఉంచడమే తమ లక్ష్యమని, ప్రజా సంక్షేమాన్ని బాధ్యతగా తీసుకోవాలని, రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోయే రోజుల్లో మిర్యాలగూడ పట్టణంలో ఈఎన్టి ఆసుపత్రి,ప్రస్తుత ఆసుపత్రిని స్థాయి పెంచడం, రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యల పరిష్కారం, రింగ్రోడ్డు ఏర్పాటు, విద్య ,వైద్యానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని, పేదలు, అట్టడుగు వర్గాల అభివృద్ధికి తమ ప్రభుత్వం గతం నుండి ఎన్నో. సంస్కరణలు తెచ్చిందని తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ సుధ,వైస్ చైర్మన్ , తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ ప్రాధామ్య అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రజా ప్రతినిధులకు వివరించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,మున్సిపల్ కమిషనర్,జిల్లా అధికారులు హాజరయ్యారు.

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**మండల విద్యాధికారి వెంకట్**





సామాజిక తెలంగాణ దోమ మండలం మార్చి13
దోమ మండలంలో నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాదికారి వెంకట్ తెలియజేశారు. మండలంలో ఈ విద్యా సంవత్సరశీ పది జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కేజిబివి నుండి 490 మంది విద్యార్థులు రేపు జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరు అవుతున్నారని వీరిలో బాలురు 246, బాలికలు 244, విద్యర్తులు గలరని మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు దోమలో మరియు దాదాపూర్ లో ఏర్పాటు చేయడం జరిగిందని దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 242 విద్యార్థులు, దాదాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 248 విద్యార్థులు పరీక్షలకు హాజరువుతున్నారని 28 మంది ఇన్విజిలేటర్ లను నియమించారని తెలిపారు. విద్యార్థులు 1గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాశీతమైన వాతావరణంలో పరీక్షలు వ్రాసి మంచి ఉత్తీర్ణత సాధించి మండలాన్ని జిల్లాలో మొదటిస్థానంలో ఉంచాలని ఆకాంక్షించారు.

# జనగణనలో ఓబీసీ కాలంను చేర్చాలి

**భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్**



సామాజిక తెలంగాణ దోమ మండలం మార్చి13
జనగణన ఓబీసీ కాలంను చేర్చాలని భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పత్లావత్ గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి వికారాబాద్ కలక్టరేట్ కార్యాలయం ఇన్వార్డ్ లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కుల ఆధారిత ఓబీసీ జనాభా గణన కోసం క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నప్పటికీ జనాభా గణన నోటిఫికేషన్‌లో ఓబీసీ కులాల కోసం కాలమ్ ఇవ్వలేదు. ప్రకటన చేసిన తర్వాత కూడా ఓబీసీ కులాల కోసం కాలమ్ ఇవ్వకపోవడం ఓబీసీకి ద్రోహం చేయడమే కాబట్టి ఈ సంవత్సరం నుండి నిర్వహించబడుతున్న జనాభా గణనలో ఓబీసీ కులాల కోసం కాలమ్‌ను ప్రవేశపెట్టాలని వారికి జనాభా ప్రతిపదికన ప్రాతినిధ్యం ఇవ్వాలని ఎస్సి, ఎస్టి, ఓబీసీ లకు రక్షణగా ఉన్న యూజీసీ చట్టంను దేశ వ్యాప్తంగా అమలు చెయ్యాలి, యూజీసీని నియంత్రించడానికి అగ్రవర్ణ బ్రాహ్మణులూ సుప్రీంకోర్టులో అసమర్థమైన రక్షణ కారణంగా దానిపై స్టే ఇవ్వాలని ఆదేశించడం ఎస్సి, ఎస్టి, ఓబీసీ లకు ద్రోహం చేయడమే కాబట్టి, వీరికి కఠినమైన యుజిసి బిల్ ను అమలు చేయాలని అన్నారు. 2011 కి ముందు నియమించబడిన ఉపాధ్యాయులను ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఇన్వార్డ్ లో వినతిపత్రం సమర్పించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం దేశ వ్యాప్తంగా 725 జిల్లాలలో నిరసనలు ధర్నా నిర్వహించడం జరుగుతుంది అందులో భాగంగా వికారాబాద్ జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో మెమొరాండం అందించారు. ఈ కార్యక్రమంలో గోర్ బంజారా హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేరేందర్ నాయక్, భారత్ ముక్తి మోర్చా నాయకులు భీమ్లా నాయక్, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ





**భువనగిరి,మార్చ్ 13సామాజిక తెలంగాణ**

నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ మరియు మండలంలోని,ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 350,మంది పదవ తరగతి విద్యార్థులకు,పరీక్షా ప్యాడ్‌లు మరియు ఇతర పరీక్షా సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం రాయగిరి జెడ్పీ,హెచ్ఎస్ పాఠశాలలో జరిగింది. ముఖ్య అతిథులుగా డీఆర్‌డీవో పీడీ నాగిరెడ్డి డీఆర్‌డీవో,విజిలెన్స్ ఆఫీసర్ మందడి ఉపేందర్ రెడ్డి హాజరై,విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండాలు,నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్,జెండర్ కోఆర్డినేటర్ రమణ,34వ వార్డు కౌన్సిలర్ సరగడ రాజ్యలక్ష్మి అమర్, 4వ వార్డు కౌన్సిలర్ అరుణ పూర్ణచం దర్,పలు పాఠశాలల హెచ్ ఎంలు,ఉపాధ్యాయులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు గా వచ్చిన వారు మాట్లాడుతూ నవభారత్ యూత్ అసోసియేషన్ జిల్లాలో వివిధ సేవా కార్యక్ర మాలతో,పాటు ముఖ్యంగా విద్య,వైద్యం,క్రీడల రంగాల్లో ముందుండి,పనిచేస్తుండటం అభినంద నీయమని అన్నారు. అలాగే నవభారత్ యూత్ అసోసి యేషన్, అధ్యక్షుడు సరగడ కరుణ్ మాట్లాడుతూ,జిల్లా సర్వతో ముఖ అభివృద్ధి కోసంమా యూత్ ఎల్లప్పుడూ సేవా కార్యక్ర మాలను కొనసాగిస్తుం దని తెలిపారు.

## నకిరేకల్ పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మొల్లమాంబ జయంతి



**నల్గొండ బ్యూరో మార్చి 13 (సామాజిక తెలంగాణ)**

ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాకవయిత్రి మొల్లమాంబ గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె సాహిత్య సేవలు, తెలుగు భాషకు చేసిన కృషి చిరస్మరణీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## చిన్నంబావి మండలం లో ముగిసిన రెండవ విడత వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

### మండల ఇంచార్జ్ ఎంపీడీవో( ఎంపిఓ ) రామస్వామి మండల జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ**

చిన్నంబావి మండల లోని పెద్దమారూర్ గ్రామ రైతు వేదికలో మార్చి 9 నుంచి ప్రారంభమైన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శుక్రవారంతో ముగిశాయి. రెండో విడత మండలంలో 9 గ్రామాలకు చెందిన 78 వార్డు సభ్యులకు వార్డు సభ్యుల విధుల, బాధ్యతలు పంచాయతీరాజ్ చట్టం పై అవగాహన శిక్షణ ఇచ్చినట్లు ఇంచార్జి ఎంపిడిఓ రామస్వామి తెలిపారు. వార్డు సభ్యులు గ్రామ పంచాయతీ విధులు, నిధులు, సభ్యుల బాధ్యతలపై శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని ఎంపిడిఓ రామస్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో టిఓటీలు రాజబాబు, గోపాల్ రెడ్డి, రాజు, బాలశేషు, పెద్దమారూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, పెద్దమారూర్ గ్రామ సర్పంచ్ కేతపగ జయమ్మ లక్ష్మయ్యతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వీజీబీ రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి: సిపిఎం డిమాండ్

**వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ**



కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి ఉపాధి హామీ పథకాన్ని యధా విధిగా కొనసాగించాలని సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు ఎం. ఆది, సిపిఎం నాయకులు రాముడు, డిమాండ్ చేశారు. శుక్రవారం చిన్నంబావి మండలం, దగడ పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో వారి సమస్యలపై మాట్లాడటం జరిగింది. 2004లో యూపీఏ ప్రభుత్వంలో వామపక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని పరిపాలనలో పేదలకు గ్యారెంటీ పనిచేసే పథకం ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న చట్టానికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నామకరణం చేశారు. ఒక్క సంవత్సరానికి 100 రోజుల పని దినాలు కల్పిస్తూ చట్టాన్ని తీసుకొని రావడం జరిగింది అన్నారు. అప్పటి నుంచి ఈ పథకం 2025 వరకు కొనసాగుతూ వచ్చిందని ప్రజలందరూ 200 పని దినాలు పెంచి రోజువారి వేతనం 600 రూపాయలు ఇవ్వాలని పోరాటాలు కొనసాగిస్తుంటే పిడుగు పడ్డట్టు కేంద్ర ప్రభుత్వం పాత ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి చట్టాన్ని సవరించి కొత్తగా విబిజి రాంజీ అనే పేరుతో అనేక రకాల లొసుగులతో కొత్త పథకానికి నాంది పలికారని ఈ చట్టం ఉపాధి హామీ పథకానికి ఎలాంటి గ్యారెంటీ లేకపోగా నిర్వీర్యం చేసే దిశగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలందరూ గమనించి కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఆది అన్నారు.

# అమ్మాయిపల్లి గ్రామంలో మిత్ర కంటి వైద్య శిబిరం ఏర్పాటు విజయవంతం

### గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ

**వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో వనపర్తి జిల్లాకు సంబంధించిన మిత్ర కంటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనంత నరేష్ గౌడ్, మరియు వార్డ్ మెంబెర్స్ అల్లెన్న గౌడ్, పావని కవిందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కురువ బుడ్డయ్య,



మౌలాలి మరియు గ్రామ ప్రజలు, హాస్పిటల్ యాజమాన్యం తో కలిసి ఉదయం 9 గంటలకు గ్రామ పంచాయతీ (రచ్చకట్ట) దగ్గర మిత్ర కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం ను ప్రారంభించడం జరిగింది. గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజనం గౌడ్ మాట్లాడుతూ అమ్మాయి పల్లి గ్రామ ప్రజలందరూ ప్రతి ఒక్కరు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఈ శిబిరాన్ని ప్రజలు వారి కంటి చూపు, ముందు చూపు కోసమై జాగ్రత్తల కోసం టెస్ట్ కంటి పరీక్షలు చేయించు కోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మిత్ర కంటి వైద్యశాల బృందం వారు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవడం జరిగింది. గ్రామ ప్రజల తరపున గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు అమ్మాయి పల్లి గ్రామ ప్రజలకు సద్వినియోగం చేసుకునే విధంగా ఏర్పాటు చేయాలని మిత్ర కంటి వైద్యశాల యజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# పానుగల్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సి. కురుమయ్య

### మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీని కలిసిన పానుగల్ నూతన ఎస్ ఐ

**వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ**

పోలీసుశాఖలో క్రమశిక్షణ, ప్రజా భద్రత, చట్టపరమైన నిబద్ధతలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వహించాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ నూతన ఎస్సైకి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పానుగల్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సి. కురుమయ్య శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా




ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు నీతి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందించాలి అని సూచించారు. ప్రజలు పోలీసులపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని ఎస్సైకి సూచించారు. నూతన ఎస్సై సి. కురుమయ్య గతంలో మహబూబ్ నగర్ సీసీఎస్ ఎస్సైగా విధులు నిర్వహించి, బదిలీపై పానుగల్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇప్పటి వరకు పానుగల్ ఎస్సైగా పనిచేసిన శ్రీనివాసులు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ పానుగలు పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత కీలకం అని తెలిపారు. చట్ట పరిరక్షణలో ప్రజలతో కలిసి ముందుకు సాగుతూ సమర్థవంతమైన పోలీస్ సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

## ఈరోజు నల్లగొండ లో ఐవీసూ కార్యాలయంలో సుపరిండెంట్ గారిని BRTU రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ ఆశాల సంఘం

**నల్గొండ బ్యూరో మార్చి 13(సామాజిక తెలంగాణ)**

నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు సింగం రేణుక లో ఆధ్వర్యంలో కలిసి ఆశాల సమస్యలను పరిష్కరించాలని విధులను బహిష్కరిస్తూ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దీ=ఖ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఆశా ల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, గత 2, 3 సంవత్సరాల లెప్రసీ పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఎదీ డబ్బులు చెల్లించాలని, ANC టార్గెట్ లు ఎత్తి వేయాలని, జాబ్ చార్ట్ లో ఉన్న పనులే చేయించాలని, ప్రతి నెల జీతం 1వ తారీఖున చెల్లించాలని, ఆశా లకు



పనిభారం, మానసిక ఒత్తిడి తగ్గించాలని, ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా 18,500/- కు జీతం పెంచి ESI & PF అమలు పరచాలని, అర్హులైన వారిని ANM గా తీసుకోవాలని, BRTU అనుబంధ అంశాల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 14.03.2026 నుండి విధులను బహిష్కరిస్తూ సమ్మె నోటీసు ఐవీసూ గారు లేని కారణంగా సుపరిండెంట్ గారికి ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాత, జ్యోతి, దుర్గ, పద్మ, ప్రమీల, సావిత్రి, , Y.పద్మ్□, Y. విజయలక్ష్మి, దీ. జ్యోతి, వీ.స్వప్న, రేణుక, సైదమ్మ, మంజుల , చంద్రకళ, అనురాధ, విజయ, భారతి, మంగమ్మ, సంతోష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు కట్టుదిట్టమైన పోలీసు భద్రత

**వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్**

**పరీక్షా కేంద్రాల వద్ద బి,ఎన్, ఎస్,ఎస్ - 163 (144 సెక్షన్) అమలు**

**ప్రతి జిరాక్స్ సెంటర్ల మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు**

**37 కేంద్రాల్లో 7,212 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు**



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లాలోని అన్ని పదవ తరగతి (ఎస్ ఎస్సి ) పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్ తెలిపారు. వనపర్తి, మార్చి-13 వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న 10వ తరగతి (ఎస్ ఎస్సి ) వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతలు పరిరక్షించేందుకు బి,ఎన్,ఎస్,ఎస్ -- 2023 సెక్షన్ 163 (144 సెక్షన్) అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. వనపర్తి జిల్లాలో 37 పరీక్షా కేంద్రాలలో మొత్తం 7,212 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నిషేధం. ఈ ఆంక్షలు 14 మార్చి 2026 నుండి 16 ఏప్రిల్ 2026 వరకు అమల్లో ఉంటాయి. ప్రతి పరీక్షా రోజు ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు సెక్షన్ 163 అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో తప్పనిసరిగా మూసివేయాలని ఎస్పీ ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్టేషన్ అధికారులకు పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావద్దని సూచించారు. పరీక్షల సమయంలో ఇన్విజిలేటర్లు మరియు పోలీస్ సిబ్బంది మొబైల్ ఫోన్ల వినియోగాన్ని కూడా నిషేధించారు. ఈ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా జిల్లా పోలీస్ శాఖ సంపూర్ణ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షల పారదర్శకతను కాపాడేందుకు ప్రజలు మరియు తల్లిదండ్రులు పోలీసుశాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పాత్ర కీలకం

**వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఐపీఎస్**

**సమస్యలు పెండింగ్ లేకుండా తక్షణ పరిష్కారం : జిల్లా ఎస్పీ**





వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

పోలీసు సిబ్బంది సంక్షేమం, ఆరోగ్యం, కుటుంబ స్థిరత్వం మరియు పిల్లల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా మాత్రమే పోలీసుశాఖ మరింత బలపడుతుందని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్ తెలిపారు. వనపర్తి మార్చి -13 శు క్రవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో వనపర్తి జిల్లా సాయుధ దళ (ఏ ఆర్ ) పోలీసు సిబ్బందితో ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ పోలీసు దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది తమ సేవలకు సంబంధించిన సమస్యలు, వీక్లీ ఆఫ్, పెండింగ్ బిల్లులు మరియు విధుల్లో ఎదురయ్యే ఇబ్బందులను ఎస్పీ వివరించారు. సిబ్బంది సమస్యలను జిల్లా ఎస్పీ స్వయంగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో, బందోబస్తు విధుల్లో, ప్రత్యేక ఆపరేషన్లలో, పండుగలు మరియు ఎన్నికల సమయంలో సాయుధ దళ పోలీసుల సేవలు అత్యంత కీలకమని తెలిపారు. క్రమ శిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ పోలీసుశాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యంగా ఉండటం అత్యంత అవసరమని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ వ్యాయామం చేయాలని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఒత్తిడిని అధిగమించేందుకు మానసిక స్థైర్యం పెంపొందించుకోవాలని తెలిపారు. విధులతో పాటు కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు మరియు పిల్లల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎస్పీ గారు సూచించారు. ముఖ్యంగా పోలీసు సిబ్బంది తమ పిల్లల విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టి మంచి భవిష్యత్తు కల్పించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం ద్వారా పోలీసుశాఖపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, విధి పట్ల నిబద్ధత ప్రతి పోలీసు సిబ్బందికి తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు వినోద్, మగ్దూం భారీ, సాయుధ దళ పోలీసులు తదితరులు పాల్గన్నారు.

# సుధా బ్యాంక్ పనితీరు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం: ఆకెళ్ళ రాఘవేంద్ర

సూర్యాపేట ప్రతినిధి: మార్చి 13, (సామాజిక తెలంగాణ )



సుధా బ్యాంక్ 52వ. సర్వసభ్య సమావేశం శు క్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్ లో వాటాదారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశం లో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ సుధా బ్యాంకు కి ఫైవ్ స్టార్ రేటింగ్ పురస్కార ప్రధానం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మోటివేషనల్ ట్రైనర్ ఆకెళ్ళ రాఘవేంద్ర మాట్లాడుతూ సుధా బ్యాంక్ సాధించిన ఈ ఘనత సూర్యాపేట జిల్లా కే కాదు యావత్తు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని అన్నారు. అద్భుతమైన పనితీరుకు క్రమశిక్షణకు ప్రామాణికంగా ఫైవ్ స్టార్ రేటింగ్ ఇచ్చారని బ్యాంకుతో అనుబంధం కలిగిన ప్రతి ఒక్కరూ గర్వపడే పర్వదినం ఇది అని చెప్పారు. సుధా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ నిర్వహణలో ప్రతి సంవత్సరము ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ సుధా బ్యాంక్ అగ్రశ్రేణి బ్యాంకుగా ముందుకు వెళుతుందని ఆశించారు. బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్ అధ్యక్షతన జరిగిన ఈ సర్వసభ్య సమావేశానికి బ్యాంకు పాలకవర్గ సభ్యులు , బ్యాంక్ మేనేజ్మెంట్ బోర్డ్ సభ్యులువైస్ చైర్మన్ కక్కిరేణిచంద్రశేఖర్, డైరెక్టర్స్ ఏపూరి శ్రవణ్ కుమార్ డాక్టర్ మీలా సందీప్ ,అప్పం శ్రీనివాస్ తోట శ్యాం ప్రసాద్, డాక్టర్ మిన్న విజయలక్ష్మి, అనంతుల శారద, బాణావత్ సుజాత, స్వామి వెంకటేశ్వర్లు ఇరుకుల్లా చెన్నకేశవ రావు వెంపటి వెంకటరమణ, రింగు లక్ష్మీనారాయణ, భువనగిరి భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాటాదారుల పక్షాన గండూరి శంకర్, పెద్దిరెడ్డి రాజా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సహకార శాఖ డిప్యూటీ రిజిస్టర్ ఇందిరా, పర్యవేక్షణ చేశారు.

# అక్రమ కలప రవాణాను ఆపేదెవరు.

**బర్దిపూర్ గ్రామ శివారులో అక్రమ కలప రవాణా**

**పలుమార్లు వార్తలు వచ్చిన పట్టించుకోని అధికారులు**

**మామూళ్ల మత్తులో ఫారెస్ట్ అధికారులు**






సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి

మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని బర్దిపూర్ బొడ్మెట్పల్లి గ్రామ శివారులో అక్రమ కలప రవాణా వ్యాపారం రం జోరుగా సాగుతుంది. మండలంలోని బర్దిపూర్ బొడ్మాట్ పల్లి గ్రామాలలో కలప రవాణా పెద్ద ఎత్తున జోరుగా సాగుతుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొక్కలు నాటాలని చెప్తుంటే మరోపక్క ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల పెద్ద పెద్ద వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కలప రవాణా చేస్తున్నారు ఫారెస్ట్ మరియు రెవెన్యూ అధికారుల అండదండలతో అక్రమ కలప రవాణా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. వాల్టా చట్టం ప్రకారం ఒక చెట్టు నరకాలంటే 10 మొక్కలు నాటాలని చట్టం చెబుతున్నప్పటికీ అధికారుల కుమ్మక్కుతో పెద్దపెద్ద వృక్షాలు నేలమట్టం చేస్తూ అక్రమ కల్ప రవాణ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేవలం నాలుగు చెట్లకు మాత్రమే ఆన్లైన్లో చలానా కడుతూ దాదాపుగా 25 నుండి 30 చెట్లు నరుకుతూ డీసీఎంలలో దర్జాగా లోడ్ చేసుకొని వెళుతున్నారు. ఇదేమిటి అని వ్యాపారులను స్థానికులు ప్రశ్నించగా ఫారెస్ట్ అధికారుల మామూలు ఇచ్చి నడిపిస్తున్నామని బదిలిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చెట్లు నరుకుతున్న వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆరోపిస్తున్నారు

# పాత విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్థంభాల ఏర్పాటు

**16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని**



మక్తల్ మార్చి 13 (సామాజిక తెలంగాణ)

మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులో వేసవికాలం ను దృష్టిలో ఉంచుకొని శిథిలావస్థకు చేరుకున్న పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామని స్థానిక వార్డు కౌన్సిలర్ అలుకురి పావని తెలిపారు రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారు అడిగిన వెంబడే పాడుబడిపోయిన పాత స్తంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు చేపట్టారని ఇందుకు వార్డు సభ్యుల తరఫున ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీలు పైప్ లైన్ పనులు చేపట్టారని త్వరలోనే మంత్రి వాకిటి శ్రీహరి గారి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసి 16 వ వార్డును నెంబర్ వన్ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆలుకూరి రవికుమార్ అనంపల్లి రమేష్ వల్లంపల్లి గురురాజ్ వినయ్ కుమార్ బుగ్గప్ప శంకర్ స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి పది పరీక్షలు ఏర్పాట్లు పూర్తి..

**మండలంలో ఆరు కేంద్రాలు -- హాజరుకానున్న 550 మంది విద్యార్థులు...**

**ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి - అన్ని వసతులు కల్పించాం..**

**మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి..**



**పాపన్నపేట, సామాజిక తెలంగాణ: మార్చ్ :13**
మండల వ్యాప్తంగా పది పరీక్షలకు ప్రతిష్టమైన ఏర్పాట్లు చేశామని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారునేటి నుంచి నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షలకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా మండల విద్యాశాఖ ప్రతిష్ట ఏర్పాట్లు చేసిందని మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి తెలిపారు మండల వ్యాప్తంగా జిల్లా పరిషత్ పాఠశాలలు 10, కేజీ విపి 01 మొత్తం 11 వీటిలో పరీక్షలు రాసే విద్యార్థుల సంఖ్య 550 మంది వీరికి మండల కేంద్రంలోని కొత్తపల్లి, యూసుఫ్ పేట, కుర్తివాడ, కొడుపాక, చికోడు లింగాయపల్లి, పాపన్నపేట, పాఠశాలలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు వాటిలో విద్యుత్ లైటింగ్, త్రాగునీరు, ఫర్నిచర్, ఫ్యాన్లు, వైద్యసిబ్బంది ఏర్పాటు చేశారు ప్రతి ఎగ్జామ్కు మూడు నుండి ఐదు రోజుల గ్యాప్ ఉండనంది ఎగ్జామ్ సెంటర్ కు ఓ చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ తో పాటు 34 మంది ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేశారు పరీక్ష కేంద్రాలో సీసీ కెమెరాలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగే పరీక్షలకు విద్యార్థులు ఒక గంట ముందుగానే కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు వివిధ కారణాలతో సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోలేక పోయిన లేటు విద్యార్థులకు ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ ఉంటుందని తెలిపారు ఎలక్ట్రానిక్ వస్తువులను కేంద్రాల్లోనికి అనుమతించారని పరీక్ష కేంద్రాల్లో విధుల్లో పాల్గొనే ఉద్యోగులు సైతం సెల్ ఫోన్స్ అనుమతి లేదని స్పష్టం చేశారు పరీక్ష సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేస్తున్నామని తెలిపారు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు విద్యార్థులు ఏదైనా సందేహాలు ఉంటే హెల్ప్ డేస్ నెంబర్ 9491417896 ను సంప్రదించాలని సూచించారు

**భయాందోళనకు గురికావొద్దు -- విద్యాధికారి**

విద్యార్థులు పరీక్షలకు అవసరమయ్యే సామాగ్రిని మరవకుండా జాగ్రత్తపడి ఆత్మస్థైర్యాన్ని నింపుకోవాలి 8:30 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకొని ఎలాంటి భయాందోళనకు.ఒత్తిడికి. గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలనున్నారు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందని త ద్వారా మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యాధికారి ప్రతాప్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..**



**పాపన్నపేట, సామాజిక తెలంగాణ, మార్చి:13**
పాపన్నపేట మండల కేంద్రంలోని శ్రీవిద్య పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి మిగత విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్ గా శివాని, డీఈవో సునయన, ఎంఈఓ హర్షిత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులుగా శ్రీనాథ్, ఉపాధ్యాయులుగా యశస్వి, నిహారిక, వర్షిని పాటిల్, రెహమాన్, సుమాయా, ఆదర్శ్, దీక్షిత భవ్య శ్రీ, కీర్తన, దీక్షిత, మనోజ్, సోఫియాన్, దీపక్ గౌడ్, వేణు సాగర్ తో పాటు 57 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తద్వారా పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణంతో సందడి నెలకొంది విద్యార్థులే ఉపాధ్యాయుగా మరి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు

# సమాజ మార్పు కోసం విద్య కీలకం

**-జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్**




**సామాజిక తెలంగాణ ప్రతినిధి**
సమాజంలో మార్పు రావాలంటే విద్య ఎంతో కీలకమని జర్నలిస్ట్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తన జన్మదినం సందర్భంగా గురువారం జహీరాబాద్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్లో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు. సమాజంలో మంచి మార్పు తీసుకురావడంలో విద్య ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు.తన జన్మదినాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందంగా ఉందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జ్యోతి, రమాదేవి, రేణుక, పూజా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పల్లె బస్తీ దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసిన

**గ్రామ సర్పంచ్ పి.వినోద్ కుమార్.**





**జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ పత్రిక ) మార్చి 13 :**
మల్దకల్ మండలం ఎల్కూర్ గ్రామంలో పల్లె బస్తీ దవాఖానను గ్రామ సర్పంచ్ పి వినోద్ కుమార్ గారు విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు విధులకు సక్రమంగా హాజరుకావడం లేనందున వల్ల సర్పంచ్ గారు అసంతృప్తి వ్యక్తం చేశారు .సర్పంచ్ గారు సంబంధిత మండల అధికారి గారితో చరవాణి ద్వారా పల్లె బస్తీ దవాఖాన డాక్టర్, స్టాఫ్ విధులపట్లఅలసత్వం ప్రవర్తిస్తున్న వారి గురించి తెలపడం జరిగింది.అలాగే దవాఖాన రిజిస్టార్ లను పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గారు మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న అన్ని శాఖల అధికారులు క్రమంగా వారి విధులకు హాజరై గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలి.ఇక నుండి గ్రామంలో ఆకస్మికంగా తనిఖీలు ఉంటాయి కనుక అధికారులు మీ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించగలరని అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇన్విటేషన్ ఇచ్చిన మీటింగ్లకు కచ్చితంగా హాజరు కావాలని సూచించారు.

# అర్ఫన్స్ విద్యార్థినిలకు టెన్త్ క్లాస్ ఎగ్జామ్ కిట్స్ అందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి రవికిరణ్



**మార్చ్ 13 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)**
కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి రవి కిరణ్ ఆధ్వర్యంలో అమీర్పేట్ లో ఉన్న ఆశ్రయ ఆకృతి ఫౌండేషన్ లో పదవ తరగతి చదువుతున్న ఆర్ఫాన్స్ విద్యార్థినిలకు ఎగ్జామ్స్ కిట్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా దేవులపల్లి రవి కిరణ్ మాట్లాడుతూ ముందుగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమ ఆదేశాల మేరకు ఈరోజు ఆశ్రయ ఆకృతి ఫౌండేషన్ లో పదవ తరగతి చదువుతున్న ఆర్ఫాన్స్ విద్యార్థినిలకు ఎగ్జామ్స్ కిట్ పంపిణీ చేసామని ఈ ఫౌండేషన్కు ఎప్పుడు ఏ సహాయ సహకారాలు కావాలన్నా కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి మేము అందుబాటులో ఉంటామని మార్చి 14 10వ తరగతి పరీక్షలు మొదలవుతున్న సందర్భంగా విద్యార్థినిలు చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణతను సాధించాలని అన్ని రంగాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపాలని మంచి బంగారు భవిష్యత్తును వారు పొందాలని ఆకాంక్షించారు,మరి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఆశ్రయ ఆకృతి సంస్థ వారు మాకు అవకాశం ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ రావు, రాజేశ్వరి, అనిత,రజినీకాంత్,శ్రీకాంత్ యాదవ్, వినోద్ కుమార్, కటకం భాస్కర్ గుప్తా, బ్రహ్మయ్య, ముత్తు, ప్రదీప్, రోబో, దివాకర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# అమ్మక్కపేటలో ఘనంగా సాంబశివ స్వామి ఆలయ వార్షికోత్సవం



**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట గ్రామంలోని శ్రీ సాంబశివ స్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలకు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బద్దం గంగాధర్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, కూన సాయితేజ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనుల పరిశీలన



**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
ఇబ్రహీంపట్నం మండలంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా ఎంపీడీఓ ఓదెల రామకృష్ణ తిమ్మాపూర్ గ్రామంలో పర్యటించి పలు పనులను పరిశీలించారు. గ్రామంలోని ప్రతి ఇంటిలో నిర్వహిస్తున్న డ్రైడే--ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం తిమ్మాపూర్ తండా గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అలాగే మహిళా సంఘం భవన నిర్మాణం, నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులను పరిశీలించి వాటిని వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ మేఘవత్ లత, పంచాయతీ కార్యదర్శులు రమేష్, నిరోష, ఏఎన్ఎమ్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మక్తల్ మున్సిపల్ 14వ వార్డు లో అభివృద్ధి పనులు



**మక్తల్ మార్చి 13 (సామాజిక తెలంగాణ)**
మక్తల్ మున్సిపల్ పట్టణములోని 14వ వార్డు లో రాష్ట్ర మంత్రి డా శ్రీహరి ఆదేశానుసారంగా మక్తల్ మున్సిపల్ కేంద్రం లో గతంలో కనివిని ఎరుగని రీతిలో పలు అభివృద్ధి పనులకు గాను నూతన తాగునీటి మిషన్ భగీరథ పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రేనేజ్ మరియు సి సి రోడ్లకు కొలతలు ఎస్టిమేషన్ తీసుకోవడం జరిగింది ఇ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి హన్మంతు ఏఎంసి డైరెక్టర్లు ఆంజనేయులు ఫయాజ్ వాకిటి శ్యామ్ బోయ శ్రీనివాసులు మున్సిపల్ సిబ్బంది సత్యం కుర్మయ్య స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# డిస్టిక్ జడ్జి రాకతో ముగిసిన వివాదం






**మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
గోదావరిఖనిలో గత కొన్ని రోజులుగా పోలీసు లాయర్ల మధ్య జరుగుతున్న విషయము ఎట్టకేలకు ఈరోజు జిల్లా జడ్జి రాకతో పోలీసులకు లాయర్లకు మధ్య రాజీకుదిరినది ఈరోజు నుండి ఈ సమస్య సద్దుమణిగినది యధావిధిగా లాయర్లు సోమవారం నుండి తమ విధులకు హాజరవుతారని తెలియజేసినారు.

www.samajikatelanganadaily.in APTEL/2011/39851
సామాజిక తెలంగాణ
జాతీయ తెలుగు దినపత్రిక



# పదవ తరగతి విద్యార్థులకు హెడ్ మాస్టర్ ఆధ్వర్యంలో హాల్ టికెట్ల ను పంపిణీ చేసిన సర్పంచ్ తూమ్ కృష్ణా రెడ్డి





**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం,మార్చి 13(సామాజిక తెలంగాణ దినపత్రిక )**
పాఠశాల స్థాయిలో పదవ తరగతి మీ జీవితానికి పునాది అని,అందరూ పరీక్షలను బాగా రాయాలని,ఆరోగ్యం కోసం సమతుల ఆహారం తీసుకోవాలని,పరీక్షలవల్ల ఒత్తిడికి గురి కావద్దని,పరీక్ష సమయంలో సమయాన్ని సద్వినియోగం చేసుకొని 100% ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. శుక్రవారం అమరవాయిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డిపంపిణీ చేశారు. కీ.శే. అరుణమ్మ ఉపాధ్యాయురాలు స్మారకార్థం విద్యార్థులకు అమరవాయి గ్రామ సర్పంచ్ తూమ్ కృష్ణారెడ్డి పరీక్ష ప్యాడ్లు, స్కెల్స్, పెన్సిల్స్, పెన్స్,ఎరేసర్ లను విద్యార్థులకు పంపిణీ చేసి విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలని ధైర్యం నింపారు. తల్లిదండ్రులకు,పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు అందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంవిష్ణు,సుమలత,అనిత,ఋషిరాజు,ధనుంజ య, సరిత,ఆనంద్ కుమార్,రవి, ఈరన్న,అరుణ రాణిలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి -రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి: పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత,"మత్తు పదార్థాల వినియోగం--అనర్థాలు",సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన
గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత,"మత్తు పదార్థాల వినియోగం--అనర్థాలు",సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పోలీస్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీసీపీ మాట్లాడుతూ,మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని,ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని తమ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమలో ఉన్న అపారమైన శక్తిని సరైన దిశలో వినియోగించుకోవాలని తెలిపారు. యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం,శక్తిని క్రీడలు,చదువు మరియు సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ వయసులో శారీరకంగా, మానసికంగా ఎక్కువ శక్తి ఉంటుందని,ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, తరువాత




జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా,వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువతలోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో 60 నుంచి 70 శాతం వరకు యువకులే బాధితులవుతున్నారని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారును నడిపే సమయంలో సీటుబెల్ట్ ధరించాలని సూచించారు. ఎప్పుడూ రహదారి ఎడమ వైపునే ప్రయాణించాలని, భారీ వాహనాలను దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు. సైబర్ నేరాల విషయంలో కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం, అనుమానాస్పద లింకులు పంపడం వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గతంలో తల్లిదండ్రులు అపరిచితులు ఇచ్చే చాక్లెట్‌లను తీసుకోవద్దని చెప్పేవారని,ఇప్పుడు అదే మోసం మొబైల్ ఫోన్ ద్వారా వచ్చే లింకులు,మెసేజ్‌ల రూపంలో జరుగుతోందని వివరించారు. మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచంతో అనుసంధానం సాధ్యమవుతున్నప్పటికీ, అదే సమయంలో సైబర్ నేరస్థులకు కూడా అవకాశం కలుగుతుందని చెప్పారు. అందువల్ల ప్రతి ఒక్కరూ తమ మొబైల్ ఫోన్‌ను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని,అప్రమత్తంగా ఉంటేనే నేరాల నుంచి రక్షణ పొందగలమని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి పోలీస్ కళాబృందం పాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ డ్రగ్స్ వినియోగం--అనర్థాలపై అవగాహన పెంపొందించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ప్రవచనకర్త ఎస్.పి. నాయక్ బంజారా, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐలు రమేష్, అనూష,పోలీస్ సిబ్బంది మరియు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏసీబీ మెరుపు సోదాలు.. నిగ్గు తేలిన నిజాలు

### మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లుల జాప్యం పై నిగ్గు తేల్చిన అధికారులు..



**మెదక్, సామాజిక తెలంగాణ, మార్చి: 13**
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ రియంబర్స్ మెంట్ కు సంబంధించిన బిల్లుల జాప్యంపై ఏసీబీ అధికారుల తనిఖీల్లో తేలిన నిజాలు. ఫైల్స్ లా కదలిక నిబంధన మేరకు జరగడం లేదని, ఇన్వార్డ్ నమోదు మినహా ఔట్ వార్డు వివరాలేవి లేవని అధికారుల తనిఖీలో తేల్చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ రియంబర్స్ మెంట్ సూపరింటెండెంట్ లతీఫ్ ముజాహిద్దీన్ పై ఏసీబీ అధికారుల తనిఖీలు పూర్తయ్యాయి. శుక్రవారం ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మెడికల్ రియంబర్స్ మెంట్ సూపరింటెండెంట్ లతీఫ్ ముజాహిద్దీన్ బిల్లులు ఫార్వర్డ్ చేయడం లేదంటూ వచ్చిన సమాచారం ఆధారంగా తనిఖీలు చేయడం జరిగిందని. గత ఏడాది సెప్టెంబర్ లో లతీష్ మాజాహిద్దీన్, బాధ్యతలు తీసుకున్నక తన వద్దకు 284 రాగా 116 బిల్లులు పంపాల్సి ఉండగా వాటినిపంపలేదు. బిల్లుల మంజూరు లో తృణమో ఫానమో లేనిది బిల్లులు కావడం లేదంటూ వచ్చిన సమాచారం ఆధారంగా ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. బిల్లులకు సంబంధించి ఇన్వార్డ్ వివరాలు ఉన్నా ఔట్ వార్డు వివరాలు లేనట్టు అధికారుల తనిఖీలో తేలింది. సూపరింటెండెంట్ వద్దకు వచ్చిన బిల్లులను చేసి నేరుగా ఇచ్చినట్టు గుర్తించారు. ఫైళ్ళ కదలిక సక్రమంగా జరడంలేదని గుర్తించినట్టు చెప్పారు. మెడికల్ రియంబర్స్ మెంట్ బిల్లుల సక్రమంగా పాస్ కావడం లేదన్న సమాచారంతోనే అధికారులు ఈ సోదాలు చేయడం జరిగిందని, పూర్తి నివేదిక సంబంధిత మెడికల్ హెడ్ ఆఫీస్ లో అందజేస్తామని తెలిపారు

# శాంతి నికేతన్ గ్రామర్ హై స్కూల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు పంపిణీ కార్యక్రమం




**మక్తల్ మార్చి 13 (సామాజిక తెలంగాణ)**
మక్తల్ మున్సిపాలిటీ పట్టణంలో శాంతినికేతన్ గ్రామర్ హై స్కూల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్స్ పెన్నులు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది ఇ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పవని ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు అధైర్య పడకుండా ధైర్యంగా తడబడకుండా మీరు సంవత్సరం పాటు చదివినటువంటి పుస్తకాల నుంచి వచ్చే ప్రశ్నలు ఉంటాయి కాబట్టి మీరు భయపడకుండా తలపడకుండగా వచ్చేటటువంటి ప్రశ్నలకు ధీటుగా సమాధానాలు ఇచ్చి మంచి మార్కులతో అందరూ కూడా ఉత్తీర్ణత సాధించి మీ యొక్క తల్లిదండ్రులకు మీరు చదువుతున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు ఇ కార్యక్రమములో మక్తల్ పట్టణ అధ్యక్షులు రవికుమార్ మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాం బిన్ ఉమర్ అంజయ్య ఆచారి పాఠశాల కరస్పాండెంట్ రోహిణి మేడం సీనియర్ ఉపాధ్యాయులు బ్రహ్మానందం పాఠశాల ఉపాధ్యాయ బృందం పి ఇ టి అమ్రేష్ ఇందిరా మేడం వెంకటేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# బడి పీజు కోసం విద్యార్థిని విద్యార్థులను వేధింపులకు గురి చేస్తే చర్యలు తీసుకుంటాం

### రామగుండం ఎంఈఓ జింక మల్లేశం




**మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు ప్రైమరీ విద్యార్థులకు బడి ఫీజు కు ఎగ్జామ్స్ కు సంబంధం లేదు ఫీజు విషయంలో విద్యార్థిని తల్లిదండ్రులను అడగాలి విద్యార్థినీ విద్యార్థులను క్లాస్ రూమ్ లో అడగడం వల్ల మనసికంగా ఇబ్బందులు గురవుతున్నారు. విద్యార్థులు ఎగ్జామ్స్ నిర్వహించకపోతే తగిన చర్యలు తీసుకుంటుంది అని తెలియజేస్తే రామగుండం ఎంఈఓ విద్యార్థిని విద్యార్థులకు ఎవరైనా వేధింపులకు గురిచేసి బడి ఫీజు కడితేనే ఎగ్జామ్స్ నిర్వహిస్తానని తెలిపిన పాఠశాలలకు నా దృష్టికి తీసుకువస్తే ఆ పాఠశాల పైన శాఖ పరమైన చర్యలు తీసుకుంటానని ఎంఈఓ తెలియజేసినారు. అలాగే ఎంఈఓ మాట్లాడుతూ ఎవరైనా పాఠశాల నిర్వాహకులు బడి ఫీజు కడితేనే ఎగ్జామ్స్ రాపిస్తామని అంటే తక్షణమే నాకు ఫోన్ ద్వారా సమాచారం తెలుప గలరని ఎంఈఓ శుక్రవారం రోజున ఫోన్ ద్వారా మాట్లాడి వివరణ ఇచ్చినారు. పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తే తక్షణమే చర్య తీసుకుంటానని తెలియ జేసినారు.

# ట్రినిటీ పాఠశాలలో అగ్నిమాపక అవగాహన సదస్సు.




**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మార్చి 13.**
తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న 90 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ ఫైర్ అండ్ డిజాస్టర్ శాఖ అవగాహన సదస్సులో భాగంగా త్రినిటీ విద్యాసంస్థలవారు 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వంటగ్యాస్ వలన జరిగే ప్రమాదాలు వాటి నివారణను ప్రత్యక్షంగా పిల్లలతో చేయించారు. ఫైర్ ఎక్విప్మెంట్ ఎలా వాడాలి, ఫైర్ అంటే మండడానికి అనుకూల వస్తువులు ఉదాహరణకు చెక్క, పుస్తకములు, ప్లాస్టిక్ వస్తువులు, ద్రవపదార్థాలైన ఎల్పిజి గ్యాస్, పెట్రోల్,డీజిల్, కిరోసిన్ వీటికి వేడి తోడై ఆక్సిజన్ తోడైతేనే మండుతాయి. కావున వాటికి ఆక్సిజన్ అందకుండా చేయడానికి ఫోమ్ మరియు కార్బన్డయాక్సైడ్ వాడడం వేడిని చల్లార్చడానికి నీటిని,ఐస్ వాడడం వలన మండలను ఆర్పవచునని చేసి చూపించారు. అలాగే ఏదైనా విపత్తు జరిగితే 101 ఫైర్,100 పోలీస్, 108 అంబులెన్స్ లకు కాల్ చేయాలని విపత్తు నివారణ బృందం లీడింగ్ ఫైర్ ఫైటర్ ఆర్. అనిల్ కుమార్, టెక్నికల్ ఫైటర్ కే. శేఖర్, ఫైర్ ఫైటర్లు టి ప్రసాద్, వి పాండు, వి.భాగ్య నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు, త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవిబి కృష్ణారావు గారు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ లో పారిశుద్ధ్య పనులు వేగవంతం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 13, (సామాజిక తెలంగాణ),:
జైపూర్ మండలం లోని కిష్టాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం స్థానిక సర్పంచ్ దుర్గం మహేష్ ఆధ్వర్యంలో పాలకవర్గంతో కలిసి పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రోడ్లపై, నివాస గృహాల పరిసర ప్రాంతాలలో చెత్తను, నిరుపయోగంగా ఉన్న మట్టి కుప్పలు బండలను, ముళ్ల పొదలను తొలగించడం, అనంతరం ఫ్లోరినేషన్ చేయడం జరిగిందన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని, ఎవరి ఇంటి ఆవరణలో వారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా డబ్బాలలో పోసి ఉంచాలని స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాయ శ్రీధర్, కార్యదర్శి ప్రశాంత్, వార్డు మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు,ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని విద్యార్థుల కు ఆల్ ది బెస్ట్ : దబ్బటి శేఖర్



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మార్చి 13
సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ మార్చి 14 నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పరీక్షలు సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఇష్టంతో చదివి నిర్భయంగా పరీక్షలు రాయాలని దబ్బటి శేఖర్ విద్యార్థిని విద్యార్థులకు పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న అంగన్వాడి సూపర్వైజర్ డి చిట్టమ్మ









దేవరకొండ/ సామాజిక తెలంగాణ / మార్చి 13,
దేవరకొండ మండలం ముది గొండ సెక్టార్కు చెందిన అంగన్వాడి సూపర్వైజర్ డి చిట్టెమ్మ,టీచర్ హరిత హాస్య ఆయాలను మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ నల్గొండ లో ఉదయ ఆదిత్య భవన్లో జాయింట్ కలెక్టర్ డి డబ్ల్యూ ఓ సిడిపిఓ దేవరకొండ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేష్ శుక్రవారం ఉత్తమ సూపర్వైజర్ గా మెమొంటోల తో వారిని సన్మానించారు. కార్యక్రమంలో ఎం సంధ్యారెడ్డి సూపర్వైజర్లు టీచర్లు ఐసిపిఎస్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# డిస్టిక్ జడ్జి రాకతో ముగిసిన వివాదం



మార్చి సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్
గోదావరిఖనిలో గత కొన్ని రోజులుగా పోలీసు లాయర్ల మధ్య జరుగుతున్న విషయము ఎట్టకేలకు ఈరోజు జిల్లా జడ్జి రాకతో పోలీసులకు లాయర్లకు మధ్య రాజీకుదిరినది ఈరోజు నుండి ఈ సమస్య సద్దుమణిగినది యధావిధిగా లాయర్లు సోమవారం నుండి తమ విధులకు హాజరవుతారని తెలియజేసినారు.

# 18 సంవత్సరాల లోపు వయస్సు గల వారికి సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు విక్రయించడం నేరం.

**COTPA Act-2003 సెక్షన్ 6, 6(B), NDPS Act-1985, JJ act -2015 సెక్షన్ 77 ( 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష మరియు 1,00,000 వరకు జరిమానా)ప్రకారం శిక్షార్హులు.**

**..ఎస్పీ డా. శబరీష్., ఐపీఎస్.**

**పాఠశాలలు, కళాశాలల పరిసర ప్రాంతాల్లోని షాపులపై నిఘా.**

**తనిఖీలు నిర్వహించిన జిల్లా పోలీసు అధికారులు.**





మహబూబాబాద్ మార్చ్ 13 సామాజిక తెలంగాణ
మహబూబాబాద్ జిల్లాలోని పాఠశాలలు మరియు కళాశాలల పరిసర ప్రాంతాల్లో ఉన్న షాపులపై జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాల మేరకు విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని మరియు మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు పాఠశాలలు, కళాశాలల సమీపంలోని కిరాణా షాపులు, టీ స్టాల్స్, పాన్ షాపులు మరియు ఇతర దుకాణాలను పరిశీలించారు. తనిఖీలలో భాగంగా విద్యార్థులకు హానికరమైన వస్తువుల విక్రయంపై ప్రత్యేక దృష్టి సారించారు షాపు యజమానులకు సూచనలు చేస్తూ, COTPA Act--2003 ప్రకారం సెక్షన్ 6(A) ప్రకారం 18 సంవత్సరాల లోపు వయస్సు గల వారికి సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు విక్రయించడం నేరమని తెలిపారు. అలాగే సెక్షన్ 6(B) ప్రకారం పాఠశాలలు మరియు విద్యాసంస్థల నుండి 100 గజాల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయం చేయడం చట్ట విరుద్ధమని, JJ act -2015 సెక్షన్ 77 ప్రకారం 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష మరియు 1,00,000 వరకు జరిమానా ఉంటుందని హెచ్చరించారు. అదేవిధంగా NDPS Act--1985 ప్రకారం మాదకద్రవ్యాలు (డ్రగ్స్) విక్రయం, నిల్వ, రవాణా లేదా వినియోగం చేయడం తీవ్రమైన నేరమని తెలిపారు. అలాంటి కార్యకలాపాల్లో ఎవరైనాపాల్గొంటే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే షాపు యజమానులు తమ దుకాణాల వద్ద “18 సంవత్సరాల లోపు వారికి పొగాకు ఉత్పత్తుల విక్రయం చేయరాదు” అనే బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. నిబంధనలు పాటించని దుకాణాలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ మాట్లాడుతూ, జిల్లాలో విద్యార్థులను మాదకద్రవ్యాలు మరియు ఇతర చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచడం పోలీస్ శాఖ ప్రధానలక్ష్యమని తెలిపారు. పాఠశాలలు మరియు కళాశాలల పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, పొగాకు ఉత్పత్తుల విక్రయం జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని, వారు ఎవరితో తిరుగుతున్నారు, ఎక్కడికి వెళుతున్నారు అనే విషయాలను గమనిస్తూ ఉండాలని సూచించారు. పిల్లలు చెడు అలవాట్లకు మరియు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజం కలిసి బాధ్యత తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో విద్యార్థులకు సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.

# ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాలి డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి.



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మార్చి 13.
పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని, ప్రశాంతతతో పరీక్షకు హాజరు కావాలని చౌటుప్పల్ డిఎస్పి మధుసూదన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ విద్యాలయం, అంకిరెడ్డి గూడెం మైనార్టీ గురుకుల పాఠశాల, అంకిరెడ్డి గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఓరగంటి ఎట్టయ్య అంజమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుమారుడు వరగంటి శ్రీనివాస్ గౌడ్ సమకూర్చిన 300 పరీక్ష ప్యాడ్లు పెన్నులు డీఎస్పీ మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థికి ఈ పరీక్ష తొలిమెట్టు అని తెలిపారు. ఉన్నత శిఖరాలు అధిరోహించిన ప్రతి వ్యక్తి ప్రభుత్వ పాఠశాలలోనే చదివాడని అన్నారు. విద్య పేదరికానికి అడ్డు కాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, ఎంఈఓ గురవరావు, కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ గౌడ్, బద్రి గాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, బాలకృష్ణ, శివ జ్యోతి, నాయకులు తూర్పునూరి రవి గౌడ్, బొమ్మిరెడ్డి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది ఎమ్మెల్యే తలసాని

మార్చ్ 13 వెస్ట్ మారేడ్పల్లి (సామాజిక తెలంగాణ )
మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆశా వర్కర్ లు కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. తమ పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని, ఇచ్చే వేతనం కూడా 2, 3 నెలలకు ఒకసారి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 18 వేల రూపాయలు చెల్లించేలా ప్రభుత్వం పై వత్తిడి తీసుకురావాలని కోరారు. జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించిన వేతనాలు తమకు రావాల్సి ఉందన్నారు. వచ్చేదే చాలీ చాలని వేతనాలు... అవి కూడా సంక్రమంగా రాకపోతే తమ కుటుంబాలు ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందని చెప్పారు.



తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమాలు చేపడితే నిర్బంధిస్తున్నారని ఆశా వర్కర్ లు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వైద్య సేవలు అందించడం, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల అమలులో ఆశా వర్కర్ ల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ఈ నెల 16 వ తేదీ నుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలలో ఆశా వర్కర్ ల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని, మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో నీరజ, మమత, స్రవంతి, రేణుక, స్వర్ణలత, కళావతి, పుణ్యవతి, శ్యామల తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం

**-ఎస్ వీరయ్య సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు.**




సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, మార్చి 13.

ప్రజలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం చెందుతున్నాయని సిపిఎం పార్టీ కేంద్రకం సభ్యులు ఎస్. వీరయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతీయ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.... యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్న ప్రజా సమస్యలు ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. పారిశుద్ధ్యం లోపం, తాగునీటి సమస్యపై ప్రత్యేక చొరవ చూపి ప్రజాపార్కులను ఏర్పాటు చేయాలన్నారు. అధిక వర్షాలు, సంభవించినప్పుడు వరదల కారణంగా కాలనీలోకి నీరు వస్తుందని, డ్రైనేజీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు. చౌటుప్పల్ లో ఫ్లైఓవర్ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని, వంద పడకల ఆసుపత్రిని, త్వరగా ప్రారంభించాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయిలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేసి కోతులు, కుక్కలు, పందుల, దోమల, బెడద నుండి ప్రజల ను కాపాడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలపై ప్రజలతో నిరసన, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ధరలను పెంచి సామాన్యులపై పెనుబారాలు మోపుతుందని, దేశంలోని సామాన్య ప్రజలు బ్రతికే పరిస్థితి లేదని అన్నారు. సిపిఎం ప్రజా పోరాటాలకు ప్రజా



విరాళం అందించి సమస్యల పరిష్కారం పై జరిగే ఉద్యమాలకు ప్రజలు బాసటగా నిలవాలన్నారు. ఇంటింటి సిపిఎం ప్రజా సమస్యల అధ్యయనం, ఏప్రిల్ నెలలో స్థానిక సమస్యలపై గ్రామీణ పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. జిల్లాలో మూసి ప్రక్షాళన చేసి గోదావరి జలాల వినియోగంపై డి పిఆర్, ప్రకటించి నిధులు విడుదల చేయాలని అన్నారు. అలాగే పిల్లాయి పల్లి కాలువ, ధర్మారెడ్డి పల్లి కాల్వ, భూ నాదిగాని కాల్వ, భీమలింగం కాల్వ ,ఆసిఫ్ సహార్ కాల్వ, పరిధిలో ఎస్టీపీలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు, మహిళలకు ప్రతినెల 2500, పెన్షన్ల పెంపు ఆడపిల్ల పెండ్లికి ప్రభుత్వ భరోసా, ఉద్యోగాల కల్పన, మొదలగు హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, నాయకులు మా టూరు బాలరాజు ,బూరుగు కృష్ణారెడ్డి, శ్రీనివాసాచారి, జిల్లెల్ల పెంటయ్య, ఎండి పాషా, గంగాదేవి సైదులు, గోశిక కరుణాకర్ ,రాగిరి కిష్టయ్య, దోనూరి నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, సిర్పంగి స్వామి శివ ,బండారు నరసింహ, బత్తుల దాసు, చిర్క సంజీవరెడ్డి, అశోక్ రెడ్డి, అంజిరెడ్డి, ముత్యాలు, శివ మధు కృష్ణ ,తడక మోహన్, నరసింహ చారి, పాల్గొనడం జరిగింది.

# శిక్షణ పొందిన వార్డు మెంబర్లకు సర్టిఫికెట్లు పంపిణీ

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఈవో శోభారాణి**






సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మార్చి 13.

చౌటుప్పల మండలంలోని గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన వార్డు మెంబర్లకు శుక్రవారం రోజున రెండవ విడత వార్డు మెంబర్ల ట్రైనింగ్ ముగింపు సందర్భంగా జిల్లా పరిషత్ యాదాద్రి భువనగిరి ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభారాణి గారు విచ్చేసి వార్డు మెంబర్లకు సూచనలు, పలు విషయాలను వివరించి, గ్రామ అభివృద్ధికి మరియు ప్రజల యొక్క అవసరాలను పరిష్కరించాలని తెలియజేసినారు. శిక్షణలో పాల్గొన్న వార్డ్ మెంబర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఇట్టి ట్రైనింగ్ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. సందీప్ కుమార్, సూపర్డెంట్ బి. విజయకుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు టి ఓ టి లు శ్రీకాంత్, శివశంకర్, వెంకటేష్ మరియు వినయ్ గార్లు పాల్గొన్నారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ:18000/- నిర్ణయించాలీ

**ఆశా వర్కర్లపై టార్గెట్ (ఎ.న.సి)మీద వేధింపుల అరికట్టాలి**

**తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షురాలు కే.కోమలత.**

మార్చి 13....మేడ్చల్ సామాజిక తెలంగాణ,

మల్కాజిగిరి నియోజవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీలో చర్చ పెట్టాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 18 వేల రూపాయలను వెంటనే అమలు చేయాలని ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రకటించాలని కోరుతూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కేఉన్నికృష్ణ తెలంగాణ ఆశ వర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి , ఉపాధ్యక్షురాలు కే .కోమలతఅసెంబ్లీలో చర్చ చేసుకొని పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే మర్రి



రాజశేఖర్ రెడ్డి గారిని కోరారు. పేదలకు వైద్య సేవలు అందిస్తున్న చీఎవీ కు సరిపడా నిధులు కేటాయించాలని. పెండింగ్ లో ఉన్న జనవరి ,ఫిబ్రవరి రెండు నెలల పారితోష్కాలను వెంటనే చెల్లించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికలు ఉన్నారని ఎమ్మెల్యే దృష్టికి దృష్టికి తీసుకెళ్లారు కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించారని తెలిపారు.ఆశా కార్యకర్తల యొక్క సేవలను గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ )ఆరోగ్య కార్యకర్తలను గ్లోబల్ లీడర్స్ గా అవార్డునందించిందని తెలిపారు.అనేక సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పక్కా రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో మాదిరిగా ఫిక్స్ వేతనం ఇప్పటివరకు చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేస్తామన్న హామీ నేటికీ నెరవేరలేదన్నారు .50 లక్షల ఇన్సూరెన్స్ మట్టి ఖర్చులు ,రిటర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినప్పటికీ అవి హామీలుగానే మిగిలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అనంతరం ఎశ్రీఖ గారు ఆశల సమస్యల గురించి అసెంబ్లీ లో చర్చిస్తాం అని భరోసా ఇచ్చారు

# ఎస్టిపిపి 800 మెగావాట్స్ నాణ్యత పర్యవేక్షణ

**సింగరేణి జీఎం డి.వెంకటేశ్వర్లు**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 13, (సామాజిక తెలంగాణ),:

జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ని శుక్రవారం సింగరేణి జిఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లు,ఏజీఎం (సివిల్) నవీన్ తో కలిసి సందర్శించారు.ఎస్టిపిపి జిఎం ఎం.నరసింహ రావు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జిఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లు 1ఇ 800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షించడం జరిగింది.దీనిలో భాగంగా 800 మెగావాట్ల ప్లాంట్ లో భాగంగా నిర్మించబోయే కూలింగ్ టవర్స్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ప్లాంటులో నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను ప్రాజెక్టు డైరెక్టర్ బి.హెచ్.ఇ.ఎల్ మధు కిరణ్,పి.ఎం.పి.ఎల్. అధికారులు,కే.పి.సి. అధికారులు తెలియజేసారు.800 మెగావాట్ల ప్లాంట్ ప్రస్తుత స్థితిగతులను ఎస్ఇ (సివిల్)బానోతు రాము ప్లానింగ్ డయాగ్రమ్ ద్వారా నిర్మాణ పనులు ఎంతవరకు వచ్చాయో వివరించారు.ఈ సందర్భంగా జిఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 1ఇ800 మెగావాట్ల ప్లాంట్ నిర్మాణ పనుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఈ నిర్మాణ పనులను ఇదేవిధంగా మంచి నాణ్యతతో మరింత త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిపీ జిఎం ఎం.నరసింహ రావు,డీజీఎం (పర్సనల్)కిరణ్ బాబు,ఎస్ఈ (సివిల్) బి.రాము,ఎస్ఈ (సివిల్) పాత్రుడు,ఇతర సివిల్ అధికారులు,బీహెచ్ఈఎల్ పిఎంపిఎల్,కేపిసి అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు





సామజిక తెలంగాణ ప్రతినిధి రాజు మార్చ్ 13

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం ప్రజా సేవ అని మొట్ల కుంట సంగమేశ్వర్ అన్నారు.సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్ లో శుక్రవారం మొట్లకుంట సంగమేశ్వర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విట్టల్, మాజీవరం వైస్ చైర్మన్ తుకారం, చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవికాలంలో తీవ్రమైన ఎండలు ఉండడం వలన



ప్రయాణికులకు దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సమాజంలో మానవసేవే మాధవ సేవ అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వరం వైస్ చైర్మన్ తుకారాం,రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లేశం, గ్రామ పెద్దలు విట్టల్ రావు కులకర్ణి , సంసాన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మపల్లి శ్రీనివాస్ రెడ్డి గారి అకాల మరణం పట్ల మాజీ పార్లమెంట్ సభ్యులు.



సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్.

రావుల చంద్రశేఖర్ రెడ్డితీవ్ర దిగ్భ్రాంతిని, సంతాపం వ్యక్తం చేశారు. నిబద్ధత గల నాయకుడిగా పేరుగాంచిన శ్రీనివాస్ రెడ్డి గారు ప్రజల సమస్యల పట్ల ఎప్పుడూ స్పందిస్తూ, పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారని ఆయన గుర్తు చేసుకున్నారు. శ్రీనివాస్ రెడ్డి గారి మరణం ఆ ప్రాంత ప్రజలకు మరియు పార్టీకి తీరని లోటని, వారితో తనకు ఉన్న అనుబంధం మరువలేనిదని రావుల చంద్రశేఖర్ రెడ్డి గారు ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు దైవం తగిన ధైర్యాన్ని ఇవ్వాలని ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ:18000/- నిర్ణయించాలి

## ఆశా వర్కర్లపై Ancటార్గెట్ మీద వేధింపుల అరికట్టాలి



**తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం రేవతి కళ్యాణిఉప్పల్ నియోజవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారికి వినతి పత్రం అందజేస్తూ తమ సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీలో చర్చ పెట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 18 వేల రూపాయలను వెంటనే అమలు చేయాలని ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రకటించాలని కోరుతూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే ఉన్నికృష్ణ తెలంగాణ ఆశ వర్కర్స్ అండ్యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి అసెంబ్లీలో చర్చ చేసుకొని పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారిని కోరారు. పేదలకు వైద్య సేవలు అందిస్తున్న చీఎవీ కు సరిపడా నిధులు కేటాయించాలని. పెండింగ్ లో ఉన్న జనవరి ,ఫిబ్రవరి రెండు నెలల పారితోష్కాలను వెంటనే చెల్లించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికలు ఉన్నారని ఎమ్మెల్యే దృష్టికి దృష్టికి తీసుకెళ్లారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించారని తెలిపారు. ఆశా కార్యకర్తల యొక్క సేవలను గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ )ఆరోగ్య కార్యకర్తలను గ్లోబల్ లీడర్స్ గా అవార్డునందించిందని తెలిపారు. అనేక సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో మాదిరిగా ఫిక్స్ వేతనం ఇప్పటివరకు చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేస్తామన్న హామీ నేటికీ నెరవేరలేదన్నారు .50 లక్షల ఇన్సూరెన్స్ మట్టి ఖర్చులు ,రిటర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినప్పటికీ అవి హామీలుగానే మిగిలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

### 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ అందజేత





**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మార్చి 13**
చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులక బీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ బూరుగు భరత్ రెడ్డి పరీక్షలమెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 14వ తేదీన పరీక్షలు రాస్తున్న పదవ తరగతి విద్యార్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమ శిక్షణతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చునని అన్నారు. అలాగే పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని, పరీక్ష సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. 10వ తరగతిల మొదటి ర్యాంకు, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలిజిబెత్ ఫౌండేషన్, ప్రతినిధులు కందగట్ల శివకుమార్, పాపగళ్ళహరీష్, ఇత్తబోయిన శివకుమార్, కొండే మణికంఠ, చిన్నబోయిన చరణ్,కొండే శ్రీను, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 14 నుండి గ్రామాల్లో ప్రచారం, రాష్ట్ర పతికి వినతి పత్రాలు

## -మార్చి 23న రాష్ట్ర వ్యాప్త ధర్నాలు
## చౌటుప్పల్ లో పోస్టర్ ఆవిష్కరణ లో
## రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ పిలుపు




**సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం న్యూస్, మార్చి 13**
కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 14 నుండి గ్రామాల్లో ప్రచారం, రాష్ట్రపతికి వినతి పత్రాలు పంపడం మార్చి 23న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని ఈరోజు మార్చి 13న చౌటుప్పల్ లో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన **కార్యదర్శి టీ సాగర్ పిలుపునిచ్చారు. పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ....**
భారతదేశం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని,4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025 ఉపసంహరించాలని, వి.బి జి ఆర్ ఏ ఎం జి చట్టం 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామసభలు నిర్ణయించిన విధంగా గ్రామీణ ప్రజలకు పని హామీ ఇచ్చే ఎం ఎన్ ఆర్ఈజీఏ ను రద్దు చేస్తూ విబి (జి ర్ ఏ ఎం జి) చట్టాన్ని విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బహుళ జాతి కంపెనీల విత్తనాలను దిగుమతి చేసుకోవడం, ఇష్టానుసారంగా వసూలు చేసే స్వేచ్ఛ , విత్తనాల బ్లాక్ మార్కెటింగ్ చేయడానికి అనుమతించే కొత్త విత్తనబిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం భారతదేశం యొక్క సార్వభౌమత్వాన్ని , స్వావలంబనను అమెరికాకు అప్పగించిందని. చారిత్రాత్మక రైతుల పోరాటం నేపథ్యంలో డిసెంబర్ 9, 2021 నాటి లేఖలో కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన అన్ని అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, పూర్తి రుణ మాఫీ , అన్ని పంటలకు జ2050% ఎం ఎస్ పి కోసం చట్టాన్ని అమలుచేయడంపైమోడీప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఒప్పందాన్ని అమలు చేయలేదు అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాలకు 60 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల నిర్వహిస్తున్న పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే రకంగా ప్రధాన ప్రతిపక్షం అండగా నిలబడాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, చీరికఅలివేలు, జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి బోయిన్ ఆనంద్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, దొ నూరు నర్సిరెడ్డి,కందాడి సత్తిరెడ్డి, ఆకుల ధర్మయ్య, తుమ్మల నర్సిరెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, పగిల్ల లింగా రెడ్డి,బొమ్మగాని శంకరయ్య, పొట్ట శ్రీను,బొడ్డు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

### కేకే పై గనిని సందర్శించిన సేఫ్టీ జీఎం సాయిబాబా.




**మందమర్రి మార్చి 13, (సామాజిక తెలంగాణ):**
మందమర్రి ఏరియాలోని కేకే పై గనిని శుక్రవారం కార్పొరేట్ జి.ఎం సేఫ్టీ సాయిబాబా సందర్శించారు.ఈ సందర్భంగా గనికి సంబంధించిన ఉత్పత్తి లక్ష్యాలు రక్షణ వివరాలను గని మేనేజర్ శంభూనాథ్ పాండేను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిఎం సేఫ్టీ మాట్లాడుతూ రక్షణతో కూడిన ఉత్పత్తి యాజమాన్యం లక్ష్యమని అన్నారు.ప్రమాదాలు లేని సింగరేణి ధ్యేయంగా ఉద్యోగులు,అధికారులు కలిసికట్టుగా అంకితభావంతో పనిచేయాలన్నారు. యాజమాన్యం రక్షణకే పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు.పనిలో ఏకాగ్రతతో పనిచేయడం ద్వారా ప్రమాదాలు జరగవని,కేకే పై గానికి రక్షణలో ఉత్పత్తిలో మంచి రికార్డులు కలిగి ఉందని తెలిపారు.ప్రతిరోజు రక్షణ సూత్రాలు పాటిస్తూ పని చేయడం ద్వారా ఎలాంటి ప్రమాదాలు సంభవించ వని తెలిపారు.ప్రమాదాల నివారణకు అత్యంత సాంకేతికత పరిజ్ఞానంతో కూడిన రక్షణ చర్యలు చేపడుతున్నామని అన్నారు.ఈ ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలకు కేవలం 15 రోజుల సమయం మాత్రమే ఉందని దీనిని సాధించడంతో పాటు అదనపు ఉత్పత్తి సాధించి రికార్డులునెలకొల్పాలన్నారు.అనంతరం ఆయన గనిలోకీ దిగి,పని స్థలాలు పర్యవేక్షించారు. ఉద్యోగులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జి.ఎం సేఫ్టీ రఘుకుమార్, మందమరి ఏరియా రక్షణ అధికారి భూశంకరయ్య, కేకే వన్ గ్రూప్ ఏజెంట్ రాంబాబు,తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణలో రేపటి నుంచే టెన్త్ పరీక్షలు..5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి



**కల్లూరు (మార్చి 13) సామాజిక తెలంగాణ.**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ విద్యా సంవత్సరం మొత్తం 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, వారి కోసం విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది.పరీక్ష ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, కేవలం ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో ఉదయం 9.35 గంటల వరకు మాత్రమే విద్యార్థులను హాలులోకి అనుమతిస్తామని అధికారులు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆఖరి నిమిషం రద్దీని మరియు ఒత్తిడిని నివారించడానికి విద్యార్థులు కనీసం అరగంట ముందే, అంటే ఉదయం 9.00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు.పరీక్షల నిర్వహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన విద్యాశాఖ, మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉండేందుకు సిట్టింగ్ మరియు ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దించింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని, హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో ప్రధానోపాధ్యాయుడితో అటెస్టేషన్ చేయించుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని కేంద్రాలలో తాగునీరు మరియు ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలను సిద్ధం చేశారు. నిమిషం ఆలస్యం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# బహుభాషావేత్త, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు, రచయిత, న్యాయవాది.




**సామాజిక తెలంగాణ వనపర్తి మండలం న్యూస్.** హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బూర్గుల రామకృష్ణారావు గారి జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాము.రావుల చంద్రశేఖర్ రెడ్డి
మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే.

# జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ లో నిర్మాణ దశలో ఆగిపోయిన

**-ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)**





**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 13 మార్చ్**

జమ్మికుంట పట్టణం చుట్టుపక్కల అనేక పల్లెలకు ఉపాధి నిలయం పెరుగుతున్న జనాభా దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వ కాలంలో నిర్మాణ దశలోనే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ జమ్మికుంట పట్టణ ప్రజలకు నిరుపయోగంగా ఉందని ఈరోజు మున్సిపల్ అధికారులు ఆర్ఓ రాజ్ కుమార్, ఏఈ వికాస్ లతో సందర్శించి నిర్మాణం ఆగిపోవడానికి గల కారణాలు తెలుసుకొని అతిత్వరలో ఉన్నత అధికారులు మరియు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తిచేసి జమ్మికుంట పట్టణ ప్రజలకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను అందుబాటులోకి తీసుకొస్తామని మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ తెలిపారు..

# మొగుడంపల్లి మండలంలోని మన్నాపూర్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా అధికారుల బృందం తనిఖీ





**సామజిక తెలంగాణ ప్రతినిధి మార్చ్ 13**

సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం మన్నాపూర్ పాఠశాలలో ఈరోజు జిల్లా అధికారుల బృందం తనిఖీ చేయడం జరిగింది, పాఠశాలలో అన్ని రికార్డులు పరిశీలించడం, ఎఫ్ ఎల్ ఎస్, ఎఫ్ ఎల్ ఎన్, ఉపాధ్యాయుల తరగతి అబ్జర్వేషన్, టిఎల్ఎం పరిశీలించడం జరిగింది, ఆ పాఠశాల పట్ల జిల్లా అధికారులు సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది, ఈ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం తో పాటు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి,ప్రధానోపాధ్యాయులుగా 5వ తరగతి నందిని, ఉపాధ్యాయులుగా అభిలాష్, అవిలాష్, చంద్రకళ, వివేక్ నంద పాత్రలు ధరించి, పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, జిల్లా టీం అధికారులు వహాబోద్దీన్, నిమ్మల కిష్టయ్య విద్యార్థులను అభినందించి, మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి పద్మ, ఉపాధ్యాయులు యేసయ్య, స్కావెంజర్ సంజు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సీసీ కెమెరాల కోసం కౌన్సిలర్ లంకా లక్ష్మీకాంత్ రెడ్డి లక్ష రూపాయల డొనేషన్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ మార్చి 13:**

వికారాబాద్ మున్సిపల్ కు నేర నివారణకు తన వొంతు బాధ్యతగా వికారాబాద్ మున్సిపాలిటీలోని 22వ వార్డ్ కౌన్సిలర్ లంక లక్ష్మీకాంత్ రెడ్డి వికారాబాద్ పట్టణంలో నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు నిమిత్తం ఒక లక్ష రూపాయలు వికారాబాద్ సిఐ రఘు కుమార్ కు చెక్కు అందించడం జరిగింది.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

**పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్**

**మహబూబాబాద్, మార్చి 13 సామాజిక తెలంగాణ):**

పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థుల సౌకర్యార్థం పరీక్షా కేంద్రాల్లో తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలని పిడిఎస్యు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు




తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో త్రాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, విద్యార్థులు సౌకర్యంగా కూర్చునే విధంగా సరిపడా బెంచీలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి గదిలో ఫ్యాన్లు సక్రమంగా పనిచేసేలా చూడాలని సూచించారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల్లో అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు విద్యార్థులకు వెంటనే వైద్య సహాయం అందించేలా వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల నుండి పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థులకు బస్సులు, ఆటోలు వంటి రవాణా సౌకర్యాలు చాలాచోట్ల సరిగా లేకపోవడం వల్ల వారు పరీక్షా కేంద్రాలకు చేరుకోవడంలో ఆలస్యమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల అలాంటి ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు కొంత ఆలస్యంగా వచ్చినా వారిని పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని అధికారులు సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రభుత్వం ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పించాలని బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలకమైన దశ కావడంతో వారి సౌకర్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పిడిఎస్యు నాయకులు, నవిన్, దినేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 5, 20వ వార్డుల పర్యటన





**ప్రజల సమస్యలు తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలిప్ )**

**సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట ప్రతినిధి 13 మార్చ్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో 5, మరియు 20వ వార్డులో వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్ ,స్థానిక కౌన్సిలర్స్ యట్ల సునీత అశోక్, గుర్రం కావ్య పరశురామ్ తో సందర్శించిన మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) కి ప్రధాన సమస్యగా మెర్జ్ విలేజ్ అయినటువంటి కొత్తపల్లిలో అమృత్ స్కీం ద్వారా ఏర్పాటు చేస్తున్న నల్ల కలెక్షన్స్ కొన్ని గృహాలకు రావడం లేదు కావున మీరు చొరవ తీసుకొని ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ఏర్పడేలాగా చూడవాలని స్థానిక వార్డు ప్రజలు తెలపడం జరిగింది దానికి వెంటనే ఏఈ కి తెలిపి వార్డులోని ప్రతి గృహానికి నల్ల కలెక్షన్ ఉండేలా చూడమని తెలిపారు ఈ సందర్భంలో వార్డులోని పలువురు చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మర్యాదపూర్వకంగా వారి గృహాలకు ఆహ్వానించి ఘనంగా సన్మానించరూ వార్డులో కొందరు డ్రైన్ సమస్య ఉందానీ మరియు సిసి రోడ్డు కూడా కావాలని చైర్మన్ గారికి తెలిపారు ఈ కార్యక్రమంలో పిట్టల రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ ,ఏఈ వికాస్, శ్రీకాంత్ వార్డ్ ఆఫీసర్స్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు మంచి హెడ్లైన్ పెట్టరా

# ప్రతి శుక్రవారం డ్రై డే ని తప్పని సరి నిర్వహించాలి

**అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్య**

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి,మార్చి 13, (సామాజిక తెలంగాణ),:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం అడిషనల్ కలెక్టర్ (ఎల్బీ) పి.చంద్రయ్య జైపూర్ మండలంలోని ఇందారం,రామారావుపేట గ్రామపంచాయతీలను ఆకస్మికంగా సందర్శించారు.షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో డ్రైడే నిర్వహించగా పరిశీలించి,ప్రతి శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీలు ఖచ్చితంగా డ్రైడే నిర్వహించాలని తెలిపారు.గ్రామంలో ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించి,రోడ్లు మరియు డ్రైన్లు శుభ్రం చేసి,బ్లీచింగ్ చేయాలని,గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.త్రాగునీటి సరఫరాను పరిశీలించి మోటార్లకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని,పైప్లైన్ లీకేజీలు,ట్యాంక్ ల మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని,ప్రతీరోజు ఉదయశీ 2 గంటలు,సాయంత్రము 1 గంట అవసరం ఉన్న మేరకే బోర్లను వాడాలని,కరెంటు వినియోగాన్ని




తగ్గించాలని,ప్రతి నల్లాకు ఆన్ ఆఫ్ బిగించాలని గ్రామ సర్పంచ్,పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంను పరిశీలించి సకాలంలో ఇండ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏసీఎల్ బి వెంట ఎంపిడిఓ జి.సత్యనారాయణ,ఎంపీఓ శ్రీపతి బాపు రావు,ఇందారం,రామారావు పేట గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ లు ఫయాజుద్దీన్,పులిరాజశేఖర్ పంచాయతీ కార్యదర్శులు ఎ.సుమన్ డి.రజిత,వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# బహుజన రాజ్యాధికార యుద్ధభేరి భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి





### బిఓయూ బహుజన విద్యార్థి సంఘాలు

**ఉస్మానియా యూనివర్సిటీ/ హైదరాబాద్/ సామాజిక తెలంగాణ న్యూస్/మార్చ్ 13**
మాన్యశ్రీ కాన్షిరామ్ 92వ జయంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రమ్ శేఖర్ అన్న ఆధ్వర్యంలో మార్చి 15, 2026న సాయంత్రం 5 గంటలకు రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేట్ మున్సిపల్ మైదానంలో నిర్వహించబడనున్న "బహుజన రాజ్యాధికార యుద్ధభేరి" భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం బహుజన విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.

ఈ సందర్భంగా ఓయూ బహుజన విద్యార్థి సంఘాల ప్రతినిధులు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ అన్నను కలిసి సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం "తెలంగాణలో బహుజన రాజ్యం -- విద్యార్థుల అంతిమ కర్తవ్యం, భవిష్యత్తు బహుజన రాజకీయాలు" తదితర అంశాలపై ఆయనతో బహుజన విద్యార్థి సంఘాల నాయకులు సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఓయూ బహుజన విద్యార్థి సంఘాల జేఏసీ అధ్యక్షుడు మరియు డీబీఎస్ఏ రాష్ట్ర సమన్వయకర్త జంగిలి దర్శన్ మాట్లాడుతూ బహుజన రాజ్యాధికారమే తమ అంతిమ లక్ష్యమని, ఆ లక్ష్య సాధన దిశగా పనిచేస్తున్న ఓయూ బహుజన విద్యార్థి సంఘాలు బడంగ్‌పేట్‌లో నిర్వహించబడనున్న బహుజన రాజ్యాధికార యుద్ధభేరి సభకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు మేధావులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు, ఉద్యమకారులు, వాగ్గేయకారులు మరియు సబ్బండ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణలో బహుజన రాజ్యాధికారాన్ని సాధించే వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని జంగిలి దర్శన్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఓయూ పీహెచ్‌డీ పరిశోధన విద్యార్థి, డీబీఎస్ఏ రాష్ట్ర సమన్వయకర్త జంగిలి దర్శన్, బీఎస్ఎఫ్ఐ జాతీయ సమన్వయకర్త కరుణాకర్ బహుజన్, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, డీబీఎస్ఏ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఇంచార్జి ప్రశాంత్ చిన్నా, ఎస్-ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, డీఎంఎస్ఏ రాష్ట్ర నాయకుడు రాజు, డీబీఎస్ఏ ఓయూ పరిశోధన విద్యార్థి అరవింద్, డీబీఎస్ఏ హైదరాబాద్ కార్యదర్శి మహేష్, బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షుడు ప్రశాంత్, పూలే అంబేద్కర్ విద్యార్థి సంఘం నాయకుడు ప్రవీణ్, ఓయూ మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర నాయకుడు లోకేష్, డీబీఎస్ఏ నాయకులు విష్ణు, కిరణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి టెన్త్ పరీక్షలు.. 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతించరు.

### జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు.



బితెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం. ఈ విద్యా సంవత్సరం మొత్తం 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా, వారి కోసం విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసింది. పరీక్ష ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని, కేవలం ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్‌తో ఉదయం 9.35 గంటల వరకు మాత్రమే విద్యార్థులను హాలులోకి అనుమతిస్తామని అధికారులు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆఖరి నిమిషం రద్దీని, ఒత్తిడిని నివారించడానికి విద్యార్థులు కనీసం అరగంట ముందే, అంటే ఉదయం 9.00 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పరీక్షల నిర్వహణ కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపిన విద్యాశాఖ, మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఉండేందుకు సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దించింది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని, హాల్ టికెట్‌పై ఫోటో సరిగ్గా లేని పక్షంలో ప్రధానోపాధ్యాయుడితో అటెస్టేషన్ చేయించుకోవాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని కేంద్రాలలో తాగునీరు, ప్రాథమిక ఆరోగ్య సదుపాయాలను సిద్ధం చేశారు. నిమిషం ఆలస్యం నిబంధన అమల్లో ఉన్నందున విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని జైపూర్ ఏసీపి వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# గిరిజన విద్యార్థులకు మోడల్ క్రీడా పాఠశాలలో ప్రవేశాల ప్రకటన.

**కొత్తగూడ, బోయినపల్లి క్రీడా పాఠశాలలో 5వ తరగతికి 40 సీట్లు.**
**మార్చి 16 నుంచి జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షలు.**
**గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశి రామ్ నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా మార్చి 13 సామాజిక తెలంగాణ):**
2026--27 విద్యా సంవత్సరానికి గాను మోడల్ క్రీడా పాఠశాల కొత్తగూడలో 5వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దేశీరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో మొత్తం 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా బోయినపల్లి వద్ద ఉన్న వాటర్ స్పోర్ట్స్ పాఠశాలలో కూడా 5వ తరగతిలో 40 సీట్లకు ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ప్రవేశాలకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు అర్హులని వెల్లడించారు.


విద్యార్థులు పూర్తి చేసిన దరఖాస్తులను మోడల్ క్రీడా పాఠశాల కొత్తగూడలో లేదా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం, మహబూబాబాద్‌లో సమర్పించవచ్చని సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఎటూరునాగారం ప్రాజెక్టు అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షలు మార్చి 16 నుండి మార్చి 20 వరకు మోడల్ క్రీడా పాఠశాల కొత్తగూడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన అభ్యర్థులకు మార్చి 28 నుండి మార్చి 30 వరకు ఉమ్మడి జిల్లా స్థాయి ప్రతిభ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 5వ తరగతిలో ప్రవేశాలకు 9 నుండి 11 సంవత్సరాల మధ్య (31 ఆగస్టు 2026 నాటికి) వయస్సు గల గిరిజన విద్యార్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా క్రీడా పాఠశాల బాలుర కొత్తగూడలో హాజరై పరీక్షల్లో పాల్గొనవచ్చని సూచించారు. మరిన్ని వివరాల కోసం ఫిజికల్ డైరెక్టర్ సి.హెచ్. కొమ్ములు (9492440710), పి.ఈ.టి ఈ. దేవేందర్ (9492440711) లేదా క్రీడా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సారయ్య (9440697433)లను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

## తడి పొడి చెత్తలను వేరువేరుగా అందించాలి : చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత.



**సూర్యాపేట ప్రతినిధి : మార్చి 13, (సామాజిక తెలంగాణ)**
తడి పొడి చెత్త లను వేరువేరుగా అందించేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక 29వ వార్డులో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేరు చేసి ప్రతి వీధిలోకి వచ్చే స్వచ్ఛ ఆటోలకు ప్రజలు అందజేయాలని కోరారు. ప్రతి ఇంట్లో రెండు రకాల చెత్తను తప్పని సరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్లీ ఉపయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెత్తను డ్రైనేజీ, మోరీ, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాలబారిన పడతారని పేర్కొన్నారు. అందుకే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 29 వ వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్, శానిటరి ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, నాయకులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బలుసాని వనజకు ఉగాది పురస్కారం



తెలుగు భాషా, సాహిత్య సేవలో విశేష కృషి చేస్తున్న ప్రముఖ సాహితీవేత్త శ్రీమతి బలుసాని వనజ గారికి తెలుగు భాష చైతన్య సమితి వారు పరాభవ నామ సంవత్సర ప్రతిష్ఠాత్మక ఉగాది పురస్కారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నివాసిగా ఉన్న శ్రీమతి వనజ గారు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ను పూర్తి చేసి ఉపాధ్యాయ వృత్తిలో సేవలందించి ప్రస్తుతం విశ్రాంతి జీవితం గడుపుతున్నారు. సాహిత్యం, కవిత్వం, వ్యాస రచనలపై ప్రత్యేక ఆసక్తి కలిగిన ఆమె స్వీయ భాణిలో భక్తి గీతాలను రచించి గానం చేయడం (వాగ్గేయకారిణిగా)ద్వారా ఆధ్యాత్మిక సందేశాలను ప్రజలకు చేరవేస్తున్నారు. వివిధ టీవీ ఛానళ్లలో ప్రవచనాలు అందిస్తూ ఆధ్యాత్మిక వేత్తగా గుర్తింపు పొందారు. Vanaja Balusani Songs అనే యూట్యూబ్ ఛానల్ ద్వారా సామాజిక అంశాలు, పురాణాలు, ఆధ్యాత్మిక విలువలు, సమాజ సమస్యలపై అవగాహన కలిగించే అనేక గీతాలు, సందేశాలను అందిస్తున్నారు. ఆమె కవితలు, వ్యాసాలు, పాటలు పలు దినపత్రికలు, వార్తాపత్రికల్లో ప్రచురితమై పాఠకుల ప్రశంసలు అందుకున్నాయి. కవి సమ్మేళనాల్లో పాల్గొని అనేక ప్రశంస పత్రాలు, అవార్డులు, నగదు బహుమతులు అందుకున్నారు. ఇప్పటివరకు ఆమెకు రాష్ట్రపతి అవార్డు, మాతృభాషపై విశిష్ట మహిళా పురస్కారం, ప్రతిభా పురస్కారం, నారీ శక్తి పురస్కారం వంటి గౌరవాలు లభించాయి.

ఆమె రచనలలో "సంకీర్తన భక్తి గీతాలు", "వనజా గీత వనం" (కవితా సంపుటి) ప్రత్యేక ప్రాచుర్యం పొందాయి. తెలుగు భాష, సాహిత్య అభివృద్ధికి ఆమె చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవని సమితి సభ్యులు పేర్కొన్నారు.

# భీమారంలో ముగిసిన వార్డ్ సభ్యుల శిక్షణ



**సామాజిక తెలంగాణ, మంచిర్యాల జిల్లా, భీమారం మండలం.**
మంచిర్యాల జిల్లా భీమారంలో ఐదు రోజులుగా కొనసాగుతున్న వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. గ్రామ పరిపాలన, సమస్యల పరిష్కార మార్గాలపై శిక్షకులు (టీఓటీలు) సభ్యులకు సమగ్ర అవగాహన కల్పించారు. ముగింపు సందర్భంగా ఎంపీడీవో మధుసూదన్, ఎంపీఓ సతీష్ రెడ్డి పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.